Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



శ్రీ ధూమ్ర వారాహి దేవి రూపంలో భక్తులకు దర్శనం

లోపలి పేజీలో

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:52 | ఆదివారం | జూన్ 29, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No.52 | Sunday | 29 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## పెరిగి పోతున్న అక్రమ సంబంధాలు..

ప్రేమ పేరుతో రంగంలోకి దింపడం..
పెళ్లి అనే పిలుపుతో నిలువునా ముంచడం..
డబ్బుల కోసం దేనికయిన సిద్ధం అంటూ సొల్లు కబుర్లు..
ఒకడితో వివాహం...మరొకడిటితో సహజీవనం... మరొకడిటితో ప్రేమ...
స్థాయిని బట్టి బండి సెల్ ఫోన్ జల్సాలు...ఆపై ఇంకా..
ఒకడికి తెలియకుండా ఇంకొకడితో శారీరక సంబందాలు...
టోల్ గేట్ అవసరాల కోసం ఒకరు..ఎదుగుదల కోసం ఇంకొకరు ..
తల్లులే కీలక పాత్ర పోషిస్తుంటే...
అవసరాలు కోసం తండ్రి కూడాను..
తండ్రికి తాగుడుకు..తల్లికి ఫ్రీ గా అన్ని సమకూర్చడానికి
సరసాల మాటున సంసారాలు తీయడానికి కూడా సిద్ధమవుతుంటే...
కారు..షికారు కోసం ఎన్ని కపట ప్రేమలో ...
పేరు డబ్బున్నోడు దొరికితే చాలు..
వీరంతా తూచ్..పెళ్లి ప్రపోజల్ తో పరుగులు..
తల్లిదండ్రులు లే సంధాన కర్తలవుతుంటే...
మోసపోయామని తనువు చాలించేందుకు సిద్ధమవుతుంటుంటే...
దీనినే ప్రేమంటారా... ఇదేమి ప్రేమరా అయ్యా...
ఏమిటీ ప్రేమ ముసుగులో ప్రాణాలు తీస్తున్న బాగోతం...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో




# మహిళలకు 'ఉచిత బస్సు' పథకంపై కసరత్తు

-ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు
-ఆర్థికంగా భారమైనా ఆగస్ట్ 15 నుంచే పథకం అమలు
-ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే
-అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు.

పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి : రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం : 'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి.

మిగతా 2లో



## ఉద్దానం ప్రాజెక్ట్ రెండో దశకు శంకుస్థాపన

ప్రజాభూమిప్రతినిధి,శ్రీకాకుళం:-
శ్రీకాకుళం జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఉద్దానం ప్రాజెక్టు రెండో దశకు శంకుస్థాపన చేసినట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో రూ.265 కోట్లు నిధులు వెచ్చించి నిర్మాణాన్ని చేపట్టనున్న తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు.
మరో 600 కోట్లతో గ్రామాల్లో రహదారులు నిర్మాణం: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో ఉన్న వంశధార నది నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు తాగు, సాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో రూ.600 కోట్లు నిధులు వినియోగించి గ్రామాల్లో రహదారులు ఇతర ప్రాజెక్టులను ఏడాది కాలంలో నిర్మించడం జరిగిందన్నారు.తల్లికి వందనం, వంట గ్యాస్ ఉచితం వంటివి అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలో మెలియాపుట్టి మండలంలో ఐటీడీఏ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.మన్యం జిల్లాలో 578 గ్రామాలకు తాగునీరు సదుపాయం: జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో నిర్మిస్తున్న తాగునీటి పథకం శ్రీకాకుళం జిల్లాలో ఐదు మండలాలకు మన్యం జిల్లాలో రెండు మండలాల్లోని 578 గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మాడి గోవిందరావు మాట్లాడుతూ మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాల త్వరలో మంజూరు జరిగేలా చూడాలన్నారు గిరిజన గ్రామాల్లో వేసిన రహదారుల వలన స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషించారు. ఈ మేరకు పీఎంఓ కార్యాలయం శనివారం ఎక్స్‌లో వెల్లడించింది. ఐఎస్ఎస్‌కు చేరుకోవడం గర్వంగా ఉందని శుక్లా అన్నారు. సురక్షితంగా ఉన్నట్లు మోదీకి తెలిపారు. శుభాంశు భూమికి దూరంగా ఉండొచ్చుగానీ, భారతీయుల హృదయాలకు దగ్గరగా ఉన్నారని ప్రధాని మోదీ అభినందించారు. యాక్సియం-4 మిషన్ ద్వారా శుభాంశు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లారు.

## 'రా' నూతన సారథిగా పరాగ్ జైన్

- ఆపరేషన్ సిందూర్ మాస్టర్ మైండ్ ఆయనే
-జులై 1 నుంచి రెండేళ్ల పాటు బాధ్యతలు
-1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారికి కీలక అవకాశం

2




## చంద్రబాబు పాలనలో తిరోగమనంలో పారిశ్రామిక రంగం

రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావు... ఉన్న వాటిని తరిమేస్తున్నారు



మండిపడ్డ వైయస్ఆర్‌సీపీ నాయకుడు పోతిన వెంకట మహేష్

2



## ప్రజల తరపున పోరాడతాం.. `కూటమి`ని నిలదీస్తాం

చంద్రబాబు, పవన్‌లపై మాజీ మంత్రి బొత్స ఫైర్

## ప్రతి ఇంటికీ తాగునీటి పైపులైను

ఎఐఐబి ద్వారా రూ.5350 కోట్లతో టెండర్లు
ఔట్ సోర్సింగ్ సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చిస్తాం
పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో వందశాతం రక్షిత తాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. శనివారం సాయంత్రం ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో పట్టణాభివృద్ధిశాఖపై సిఎం సమీక్ష నిర్వహించారు. అనంతరం వివరాలను మంత్రి నారాయణ అక్కడే మీడియాకు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, రోడ్లు, పార్కులను కోరుకుంటున్నారని తెలిపారు. గతంలో అభివృద్ధి పనుల కోసం ఎఐఐబి నుండి రూ.5800 కోట్లు తీసుకొచ్చామని తెలిపారు. కేంద్రం నుండి రూ.3000 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో నిధులు మధ్యలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు.



మిగతా 2లో

ప్రజాభూమి

## నిఘా నీడలో సురక్ష @360

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

నేరాల కట్టడితో పాటు పలు ముఖ్యమైన కేసుల్లో దర్యాప్తునకు కీలకమయ్యే సీసీ కెమెరాలను విజయవాడ పోలీసు కమిషనరేట్ మొత్తం నూరు శాతం ఏర్పాటు చేయడం గర్వకారణమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి వనిత అన్నారు. నిఘా నిత్రాలైన సీసీ కెమెరాలను సురక్ష @ 360 ప్రాజెక్టు కింద నగరంతో పాటు పట్టణాలు, పల్లెలంతా బిగించడం స్ఫూర్తిదాయకమన్నారు. 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మున్సిపాలిటీలు, 64 వార్డులు, ఒక మున్సిపల్ కార్పొరేషన్... మొత్తం 1211 చదరపు కిలోమీటర్ల మేర ప్రజల భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ కోసం నిఘా నేత్రాలను పోలీస్ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. సురక్ష @ 360 ద్వారా విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుమారు 7 వేల సీసీ కెమెరాలు, 28 డ్రోన్లు ఏర్పాటు చేసి ప్రతి క్షణం పర్యవేక్షిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం ప్రజల భద్రత ప్రథమ లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.

# సంపాదకీయం

## మళ్ళీ చిన్నమ్మేనా ?



దేశంలో ఏకంగా 14 రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులను ఎన్నుకునేందుకు రంగం సిద్ధం అయింది. జూలై 1న ఎన్నికతో మొత్తానికి మొత్తం 14 రాష్ట్రాలలో కొత్త అధ్యక్షులు వస్తారు దానికి సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ని కేంద్ర బీజేపీ నాయకత్వం తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం చూస్తే కనుక ఈ నెల 29న ఆయా రాష్ట్రాల బీజేపీ అధ్య క్షులను ఎన్నిక కోసం నోటిఫికేషన్ ని విడుదల చేస్తారు.

ఈ నెల 30న అధ్యక్ష పదవి కోసం పోటీ పడే వారి నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఎన్నికను జూలై 1న నిర్వహి స్తారు. ఈ ఎన్నికల్లో పోటీ పడే వారి విషయంలో చూస్తే ఏకాభిప్రాయానికే ఎక్కువగా అవకాశం ఉంటుంది అని అంటు న్నారు. ప్రత్యేకించి బీజేపీ జాతీయ అధినాయ కత్వం సీల్డ్ కవర్ కల్చర్ ని ప్రవేశపెట్టదు కానీ ఆయా రాష్ట్రాలకు ఎవరు అధ్య క్షులుగా ఉంటే బాగుం టుందో సూచిస్తుంది అని అంటున్నారు. అలా హైక మాండ్ పెద్దలు చెప్పిన పేరుకు భిన్నంగా ఎవరూ వ్యవహరించే అవకాశాలు అయితే అసలు ఉండవు. దాంతో మొత్తానికి ఏకాభిప్రాయా నికే అంతా రావాల్సి ఉంటుంది అని అంటున్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే ప్రస్తుత అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వ రినే తిరిగి కొనసాగిస్తారు అని అంటు న్నారు. ఆమె 2023 జూలైలో బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నియమావళి ప్రకారం రెండేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. అయితే మరో రెండేళ్ళ పాటు కూడా వారికి చాన్స్ వరసగా ఇవ్వవచ్చు. అలా పురందేశ్వరినే మళ్ళీ ప్రెసిడెంట్ చేయాలని ఆ పార్టీ కేంద్ర నాయకత్వం ఆసక్తి గా ఉందని అంటున్నారు. పురంధేశ్వరి 2023లో బాధ్య తలు స్వీకరించాక గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచారు. ఇక ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో వచ్చింది. దాంతో ఇద్దరు ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్ళారు. ఆమె బలమైన సామా జిక వర్గానికి చెందిన వారు. వివాదాలకు దూరంగా ఉంటారు. ఏపీలో కూటమి పార్టీల మధ్య మంచి సయోధ్య ఉంది. దానిని అలా కొనసాగించేలా ఆమె చూస్తు న్నారు. ఇపుడున్న పరిస్థితుల్లో ఆమె కంటే మంచి అభ్యర్థి ఎవరు న్నారు అన్న చర్చ కూడా ఉంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థ ల ఎన్నికలు ఉన్నాయి. దాంతో పొత్తుల వంటి వాటి విష యంలో టీడీపీతో కో ఆర్డినేట్ చేసుకోవాలంటే ఆమె అధ్యక్షు రాలిగా ఉండడమే బెటర్ అని ఆలోచిస్తున్నారు. ఆమెను కాదని ఎవరిని తెచ్చినా మళ్లీ కొత్తగా ఉంటుందని పైగా టీడీపీతో కలసి పనిచేసే విషయంలో ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా ఉంది. ఇక కేంద్ర మంత్రిగా పనిచేసిన పురం దేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె. ఆ ఇమేజ్ కూడా ఆమెకు ఉంది. ఇక ఏపీలోని కూటమి పార్టీలు కూడా ఆమె అధ్యక్షురాలిగా ఉండడం పట్ల సంతృప్తిగానే ఉన్నారు. ఇలా అనేక రకాలైన కారణాలతో ఆమెకే మళ్లీ చాన్స్ అని అంటున్నారు. తెలంగా ణాలో చూస్తే ఈటెల రాజెందర్ అలాగే రఘునందనరావు వంటి వారు అక్కడ బీజేపీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకా ఎమ్మెల్యేల నుంచి కూడా పోటీ పడే వారు ఉన్నారు. సామాజిక వర్గాల సమీకరణలు కూడా సరిపోల్చు కుని ఎవరికి ప్రెసిడెంట్ పదవి ఇస్తారో చూడాల్సి ఉంది అని అంటున్నారు. తెలంగాణాతో పోలిస్తే ఏపీలో పోటీ తక్కువ అని కూడా అంటున్నారు.

# మహిళలకు ‘ఉచిత బస్సు’ పథకంపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి

డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి.

బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి.’ అని ముఖ్యమంత్రి అన్నారు. అదనంగా 2,045 బస్సులు అవసరం : కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా : రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది. అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు : ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే : మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## 'రా' నూతన సారథిగా పరాగ్ జైన్

న్యూఢిల్లీ:భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (RAW) నూతన చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ శనివారం నియమితులయ్యారు. ప్రస్తుతం రా చీఫ్‌గా ఉన్న రవి సిన్హా జూన్ 30న పదవీ విరమణ పొందిన వెంటనే ఆయన బాధ్యతలను స్వీకరిస్తారు. 'రా'లో రెండో అత్యంత సీనియర్ అధికారి కావడంతో పరాగ్ జైన్‌కు ఈ కీలక అవకాశం లభించింది. జులై 1 నుంచి ఆయన రెండేళ్ల పాటు ఈ ముఖ్య బాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఈనేపథ్యంలో పరాగ్ కెరీర్ ప్రస్థానంపై ఓ లుక్ వేద్దాం.పరాగ్ జైన్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన రాలోని ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ (ARC) విభాగానికి సారథ్యం వహిస్తున్నారు. ఈ విభాగం దేశ గగనతల నిఘాకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తుంది. భారతదేశ ఇంటెలీజెన్స్ వర్గాలు పరాగ్‌ను సూపర్ గూఢచారి అని పిలుస్తుంటాయి. హ్యూమన్ ఇంటెలిజెన్స్, టెక్నికల్ ఇంటెలిజెన్స్‌లను ఎంతో నైపుణ్యంతో వినియోగించుకోవడంలో ఆయన దిట్ట అని చెబుతుంటారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండటం ఎలాగో పరాగ్‌ను చూసి నేర్చుకోవాలని ఇంటెలిజెన్స్ వర్గాలు అంటున్నాయి. చండీగఢ్‌లో ఎస్ఎస్‌పీ హోదాలో, లూథియానాలో డీఐజీగా పరాగ్ వ్యవహరించారు. భటిండా, మన్సా, హోషియార్‌పూర్ జిల్లాల్లోనూ వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఆయా చోట్ల ఉగ్రవాద కార్యకలాపాలపై ఆయన ఉక్కుపాదం మోపారు. 2021 జనవరి 1న పరాగ్‌కు పంజాబ్ డీజీపీగా పదోన్నతి లభించింది.కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత, ఆపరేషన్ బాలాకోట్ నిర్వహించినప్పుడు రా తరఫున జమ్మూకశ్మీరులో పరాగ్ విధులు నిర్వర్తించారు. కెనడా, శ్రీలంకలలో పలు మిషన్లను ఆయన విజయవంతం చేశారు. భారత్‌కు పదేపదే హెచ్చరికలు చేసిన ఖలిస్తానీ ఉగ్రవాదుల వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో రా తరఫున ప్రత్యేక మిషన్‌ను పరాగ్ అమలుపరిచారు. భారత్‌లోని ఇరుగుపొరుగు దేశాలపై ఆయనకు స్పష్టమైన అవగాహన ఉంది. ఆయా ప్రాంతాల్లో స్వయంగా పనిచేసిన ప్రత్యక్ష అనుభవం ఉంది. అందుకే పరాగ్‌ను రా సెక్రెటరీ పదవికి ప్రధాని మోదీ శనివారం (జూన్ 28న) ఎంపిక చేశారని అధికార వర్గాలు తెలిపాయి.

### ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర

ఆపరేషన్ సిందూర్ వేళ పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లోని ఉగ్ర స్థావరాలు, సైనిక సదుపాయాలపై భారత్ అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసింది. ఇందుకు అవసరమైన కీలక సమాచారాన్ని సేకరించి, భారత సేనలకు అందించింది మరెవరో కాదు. పరాగ్ జైన్. కొన్నేళ్ల శ్రమతో ఆ సమాచారాన్ని సేకరించి ఆయన సిద్ధంగా ఉంచారు. పాకిస్థాన్ ఫీల్డ్ మార్షల్‌గా ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌ను నియమించిన ప్రస్తుత తరుణంలో, భారత రా సారథిగా ఇంటెలిజెన్స్ నిష్ణాతుడైన పరాగ్ బాధ్యతలు చేపట్టనుండటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. జమ్మూకశ్మీర్ ప్రాంతంలో పాక్ ఉగ్రవాద పన్నాగాలకు చెక్ పెట్టేందుకు ఆయన సుదీర్ఘ అనుభవం భారత్‌కు దోహదపడనుంది.

## ప్రజల తరపున పోరాడతాం.. `కూటమి`ని నిలదీస్తాం

ప్రజాభూమిప్రతినిధి,విజయనగరం:

కూటమి ప్రభుత్వం చేసిన మోసాలపై ప్రజల తరపున మేము పోరాడతామని మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. హామీలు అమలు చేసే వరకు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ..నిలదీస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..`ఎన్నికల్లో మీరంతా గజకర్ణ, గోకర్ణ విద్యలు ప్రదర్శించి మోసంతో గెలిచారు. గెలిచాక ...మీరిచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత మీపై ఉంది కదా?. మిమ్మల్ని నిలదీసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి, అధికారం చేపట్టాక ప్రజలను మోసం చేస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు మా నాయకుడు వైయస్ జగన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ..‘రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో’ (చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ...) కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నాం. చంద్రబాబు ఎన్నికల సమయంలో ‘బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ’ పేరుతో కుటుంబాల వారీగా వర్తించే పథకాల పేర్లు పేర్కొంటూ ఇచ్చిన బాండ్లను చూపించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి కలిగిన లబ్ధి, చేసిన మోసాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి గ్రామంలోనూ ఈ కార్యక్రమం చేపడతాం. చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాటం సాగిస్తూనే ఉంటాం` అని బొత్స సత్యనారాయణ స్పష్టంచేశారు.

## ప్రతి ఇంటికీ తాగునీటి పైపులైను

మొదటిపేజీ తరువాయి

అన్నిటినీ పరిష్కరించుకుంటూ వస్తున్నామని వివరించారు. ఇప్పటికే అమృత్ స్కీమ్ నిధులకు గ్రీన్ సిగల్ వచ్చిందని, టెండర్లూ పిలిచామని వివరించారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ఇళ్లకు నేరుగా తాగునీరు అందుతుందని వివరించారు. అయితే బోర్ల నుండి వచ్చే నీరు కాకుండా నదులు, కాలువల ద్వారా నీటిని ఇళ్లకు సరఫరా చేస్తామని తెలిపారు. ఎఐఐబి నుండి వచ్చే రూ.5350 కోట్లతో మిగిలిన డ్రింకింగ్‌వాటర్ పనులు పూర్తి చేస్తామని వివరించారు. 2029 నాటికి రాష్ట్రంలో మురుగునీటిని శుద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో ఎస్‌టిపిలు నిర్మిస్తామని అన్నారు. ప్రతి రోజూ రాష్ట్రంలో 8000 టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని, వీటి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో పది వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్లు నిర్మిస్తే వాటిల్లో ప్రస్తుతం రెండే నడుస్తున్నాయని అన్నారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తామని, ఈ ప్లాంట్లన్నీ అందుబాటులోకి వస్తే 7500 టన్నుల చెత్త ప్రతిరోజూ విద్యుత్‌గా మారుతుందని అన్నారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం కాంపాక్టర్లు, స్వీపింగ్ మెషిన్ల కోసం రూ.225 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. 2014-19లో 5 లక్షల టిడ్కో ఇళ్ల పనులు ప్రారంభించగా గత ప్రభుత్వం 2.60 లక్షలకు తగ్గించిందని వివరించారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగిస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## చంద్రబాబు పాలనలో తిరోగమనంలో పారిశ్రామిక రంగం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

ఏడాది కాలంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో పారిశ్రామికరంగం తిరోగమనంలో ఉందని వైయస్ఆర్‌సీపీ నాయకుడు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పోతిన వెంకట మహేష్ మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురాలేక, గతంలో వైయస్ జగన్ హయాంలో సాధించిన ప్రగతిని నిస్సిగ్గుగా తన ఖాతాలో వేసుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడుపుల కోసం పరిశ్రమలపై కూటమి నేతల రౌడీయిజం కారణంగా కొత్త పరిశ్రమలు రాకపోవడంతో పాటు, ఇప్పటికే ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం నుంచి పారిపోతున్నాయని ధ్వజమెత్తారు.

ఇంకా ఆయనేమన్నారంటే.... ప్రతిసారీ చంద్రబాబు తన మేనిఫేస్టోలో అబద్దాలే చెప్పుకుంటూ వస్తున్నారు. చంద్రబాబు గతం, వర్తమానం, భవిష్యత్తు అంతా ఒక అబద్ధం. 1999 ఎన్నికల ప్రచారంలో ఇదే చంద్రబాబు కోటి ఉద్యోగాలు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వాటిల్లో కనీసం లక్ష ఉద్యోగాలు అయినా కల్పించారా? ఆయనకు దమ్ముంటే వెల్లడించాలి. అలాగే 2014-19 మధ్య 25 లక్షల ఉద్యోగాలు, 10 లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాలు కల్పించకుంటే నిరుద్యోగభృతి కింద ఒక్కో నిరుద్యోగికి నెలకు రూ.2000 ఇస్తానని హామీ ఇచ్చారు. వీటిల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. అలాగే 2024లో ఏకంగా అయిదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని, లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు తీసుకువస్తానని, నిరుద్యోగులకు నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగభృతి ఇస్తానంటూ గొప్పగా వాగ్ధానాలు చేసి యువతను నమ్మించారు. ఏడాది కాలంగా ఈ మూడింటిల్లో ఏ ఒక్కటైనా ముందుకు తీసుకువెళుతున్నారా? అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు గత ఏడాది నిరుద్యోగభృతిని ఎగ్గొట్టేశారు. చంద్రబాబుకు నిత్యం భజనచేసే ఈనాడు పత్రికలోనే రాష్ట్రంలో 1.50 కోట్ల మంది నిరుద్యోగులు ఉన్నారని, వారంతా ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని రాశారు. ఏ జిల్లాలో ఎంత మంది ఉన్నారో కూడా వివరాలు వెల్లడించారు. మరి వీరందరికీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఏ మేరకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారో చెప్పాలి. మాయమాటలు చెప్పడం, గిమ్మిక్కులతో రాజకీయం చేయడం, రాని పెట్టుబడులు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చేసినట్లు ప్రజలను ఎప్పటికప్పుడు మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారు. ట్రెండింగ్‌లో ఉన్న నాలుగు మాటలు గుర్తు పెట్టుకుని వాటిని పదేపదే చెబుతూ తానో విజనరరీని అని చాటుకుంటూ ఉంటారు. సెల్‌ఫోన్‌ను తానే కనిపెట్టాను అని, ఐటీకి తానే ఆద్యుడినని, ఏకంగా హైదరాబాద్‌ను తానే నిర్మించానంటూ నిస్సిగ్గుగా అబద్దాలను గొప్పగా చెప్పుకుంటారు. ఇవన్నీ నిజమేనంటూ ఆయనకు బాకా ఊదే ఎల్లో మీడియా దానిపై పుంఖానుపుంఖాలుగా కథనాలు రాస్తోంది. వైయస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన అనేక కంపెనీలను, రూ.లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను తానే తీసుకువచ్చినట్లు చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నాడు. దావోస్‌కు వెళ్లి చంద్రబాబు, లోకేష్‌లు ఉత్తి చేతులతో తిరిగి వచ్చిన మాట వాస్తవం కాదా? ఒక్క రూపాయి అయినా వారిని నమ్మి ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారా? జగన్ గారి హయాంలోనే 2023లో ఎన్‌టీసీపీ తొలిసారిగా 1.10 లక్షల కోట్ల రూపాయలతో గ్రీన్ ఎనర్జీ యూనిట్‌ను ఏపీలో ఏర్పాటు చేసుకునేందుకు విశాఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో ఒప్పందం చేసుకుంది. దానికి అన్ని అనుమతులు, భూబదలాయింపులు కూడా వైయస్ జగన్ ప్రభుత్వంలోనే జరిగాయి. అలాగే గ్రీన్ ఎనర్జీ రంగంలో వైయస్ జగన్ రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చారు. కాకినాడలో గ్రీన్‌కో, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ తో ఒప్పందాలు చేసుకున్నారు. అలాగే దావోస్ లో వైయస్ జగన్ పర్యటనలో ఆర్సెల్ మిట్టల్ గ్రూప్ ద్వారా అనకాపల్లిలో స్టీల్ ప్లాంట్‌ను తీసుకువచ్చారు. కానీ చంద్రబాబు వీటన్నింటినీ తానే సాధించినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో అశోక్ లేలాండ్ ఏపీలో 2021లో ఉత్పత్తి ప్రారంభించామని, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయినట్లుగా వారు చెబుతుంటే, దానిని లోకేష్ 2025లో ప్రారంభించినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. రూ. 3079 కోట్లతో ఏటీసీ టైర్స్ 2020లో ఆమోదముద్రపడి, 2021లో పనులు ప్రారంభించి, 2022లో దీనిని సీఎంగా వైయస్ జగన్ ప్రారంభించారు. అలాగే శ్రీసిటిలో డైకిన్ సంస్థ 2022లోనే ఉత్పత్తి ప్రారంభించారు. సత్యసాయి జిల్లాలో భారత్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ రక్షణ పరికరాల తయారీకి ఒప్పందం చేసుకుంది వైయస్ జగన్ ప్రభుత్వంలోనే. దక్కన్ ఫైన్ కెమికల్స్ కూడా వైయస్ జగన్ గారి హయాంలోనే వచ్చింది. పియుఆర్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్, జూపిటర్ రెన్యూవల్ ,బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్, రామభద్రా, మోహన్ స్పిన్ టెక్స్, విన్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్, నితిన్‌సాయి కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్, దేశ్ రాజ్ సోలార్, ఎంప్లాస్ ఎనర్జీ లిమిటెడ్, వరుణ్ హాస్పటాలిటీ ఇలా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వైయస్ జగన్ హయాంలోనే వచ్చాయి. వీటిపై కూటమి ప్రభుత్వంతో బహిరంగ చర్చకు సిద్దం. ఇటీవల జూన్ 23న ఇచ్చిన ఒక ప్రజెంటేషన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రూ.9.03 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చినట్లు, 8.5 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లుగా చెప్పుకున్నారు. ఇవన్నీ గత ప్రభుత్వంలో వైయస్ జగన్ చొరవతో వచ్చినవి అని నిజం చెప్పే ధైర్యం చంద్రబాబుకు లేదు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్‌లో కొన్ని మార్పులు చేసి, ఈ మొత్తం క్రెడిట్ అంతా నాదేనని ప్రచారం చేసుకుంటున్నారు. వేరే వారు చేసిన కృషిని తన ఖాతాలో వేసుకుంటున్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, పారిశ్రామికవేత్తలపై వాటాలు, కమిషన్లు, ముడుపుల కోసం దాడులు చేస్తుండటంతో వారంతా రాష్ట్రం వదిలి పారిపోతున్న విషయం నిజం కాదా? రాష్ట్రంలో భయానక వాతావరణంలో చంద్రబాబు, లోకేష్‌లను చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తారా? ఈ రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు వారి కాంట్రాక్టులను ఖచ్చి తంగా కూటమి నేతలకే ఇవ్వాలనే బెదిరింపులతో వారంతా రాష్ట్రం వదలి పారిపోతున్నారు. వైయస్ జగన్‌పై ఉన్న కక్షతో ప్రముఖ అంతర్జాతీయ సిమెంట్ కంపెనీ వికాట్‌లో పూర్తిస్థాయి డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పను లేని లిక్కర్ స్కామ్‌లో ఇరికించారు. 165 సంవత్స రాల చరిత్ర ఉన్న ఈ వికాట్ కంపెనీకి భారతీ సిమెంట్స్‌లో యాభైఒక్క శాతం వాటా ఉందనే దుగ్ధతోనే గోవిందప్పపై అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపారన్నారు.

ప్రజాభూమి


## పర్యావరణ హిత మార్గాలు.. నవ్య పరిశ్రమలకు సోపానాలు

- ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీపై అవగాహన కల్పించాలి
- కొత్త యూనిట్లు ఏర్పాటు దిశగా యువతను, మహిళలను ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రపంచానికి ప్లాస్టిక్ కాలుష్యం పెను సవాలుగా మారిన ప్రస్తుత పరిస్థితిలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీతో ముఖ్యంగా యువత, మహిళలు కొత్త పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా, పారిశ్రామికవేత్తలుగా ఎదగొచ్చని, ఈ విషయంపై సమన్వయ శాఖలు అవగాహన కల్పించడంతో పాటు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ప్లాస్టిక్ ఇయర్‌బడ్స్, క్యాండీ స్టిక్స్, పాలీస్టరిన్ (థర్మోకోల్) వస్తువులు వంటి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్‌కు ప్రత్నామ్నాయంగా ఉపయోగించే చెక్క స్పూన్‌లు, గుడ్డ సంచులు, కంపోస్టబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణానికి మేలుచేసే వివిధ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని.. వీటిని ఉత్పత్తి చేసే యూనిట్లను ఏర్పాటుచేసి తమతో పాటు పది మందికి ఉపాధి కల్పించేలా ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే పర్యావరణ హిత ఉత్పత్తుల పరిశ్రమలను విజయవంతంగా నడుపుతున్నవారితోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా అరికట్టడంతో పాటు ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కాలుష్యం లేని ఆహ్లాదకర వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు కానుకగా ఇచ్చే దిశగా పీసీబీ తీసుకుంటున్న చర్యలు, గాలిలో పీఎం10 సూక్ష్మ ధూళికణాల స్థాయిని విశ్లేషించేందుకు ఉపయోగించే ఆధునిక సాంకేతికత పరికరాలను కూడా కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పీ.వీ.నరసింహారావు స్మారకార్థం అవార్డును ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు విజ్ఞప్తి

- పీవీ 104వ జయంతి సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



తెలుగు భాష రీవి.. మన పీవీ నరసింహారావు అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కీర్తించారు. శనివారం ఉదయం పీ.వీ.నరసింహారావు 104వ జయంతి సందర్భంగా సిరిపురంలోని ప్రభుత్వ సర్క్యూట్ హౌస్ ఎదురుగా ఉన్న పీ.వీ.నరసింహారావు విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం బి.వి.రామ్ మీడియాతో మాట్లాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆ మాటకొస్తే దక్షిణ భారతదేశం నుంచి ప్రధానమంత్రి పీఠాన్ని అధీష్టించిన మొట్టమొదటి వ్యక్తి దివంగత పీ.వీ. నరసింహారావు అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినప్పటికీ ఆ పార్టీ పీ.వీ.నరసింహారావును గుర్తించలేక పోయిందన్నారు. అయినప్పటికీ భారతీయ జనతా పార్టీ పీ.వీ.నరసింహారావు సామర్థ్యాన్ని గుర్తించి భారతరత్నతో గౌరవించిందన్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా పీ.వీ. నరసింహారావు స్మారకార్థం ఒక అవార్డును ప్రకటించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రామ్ విజ్ఞప్తి చేశారు. పీ.వీ.నరసింహారావు 1991లో భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించే సమయానికి దేశ ఆర్థిక పరిస్థితులు ఎంత మాత్రం బాగోలేవన్నారు. ఈ పరిస్థితులలో మన్మోహన్ సింగ్ తో కలిసి పీ.వీ.నరసింహారావు అమలు చేసిన ఆర్థిక సంస్కరణలు ఇప్పటికీ దేశ ఆర్థిక పునాదులు శక్తివంతంగా నిలిచి ఉన్నాయన్నారు. తెలుగు వారు ప్రతి ఒక్కరు పీ.వీ.నరసింహారావు ప్రతిభా పాటవాల పట్ల గర్వ పడుతున్నారని కీర్తించారు.

## సమాచార శాఖ మంత్రి దృష్టికి జర్నలిస్టుల సమస్యలు
### సానుకూలంగా స్పందించిన మంత్రి.పార్థ సారథి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ శనివారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకువెళ్లింది జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు నాయకత్వంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాస్, ఏపీబ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, మదన్ లు మంత్రి పార్థసారథి కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ముఖ్యంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు త్వరలో మంజూరు చేస్తామని ఇందుకు సంబంధించి 50శాతం ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు పింఛన్లు విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకొంటామని పేర్కొన్నారు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా ఇల్లు కేటాయించే విషయమై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని త్వరలో ఇందుకు సంభందించి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు.ప్రమాద భీమా త్వరలో పునరుద్దరణ చేస్తామని మంత్రి చెప్పారు జర్నలిస్టులకు త్వరలో అక్రిడేషన్లు మంజూరు చేస్తామని డిజిటల్ మీడియాకు అక్రిడేషన్లుఇచ్చే విషయమై ప్రభుత్వం నియమ నిబంధనలు పాటించక తప్పదన్నారు అయితే అందరికీ న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగేష్ బాబు, టి. పి. నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మహా న్యూస్ పై బి ఆర్ ఎస్ దాడులు దారుణం

### మీడియాపై భౌతిక దాడులు ప్రజాస్వామ్యానికి విఘాతం
### జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) ఖండన

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం



హైదరాబాద్ లోని మహా న్యూస్ కార్యాలయం పై బి ఆర్ ఎస్ కు చెందిన కొందరు దాడులు జరిపి విధ్వంసం సృష్టించటాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్ ) తీవ్రంగా ఖండించింది. ప్రసారం చేసిన వార్తలు విషయం లో అభ్యంతరాలు ఉంటే వివరణ ఇవ్వడం, చట్టపరంగా లీగల్ నోటీసులు ఇవ్వడం చేయాలి. అలా కాని పక్షం లో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియా కు ఫిర్యాదు చేయడం వంటి మార్గాలు ఉండగా..., అందుకు విరుద్ధంగా గుండాలతో దాడులు చేయించడం ఏమిటని జాప్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. హరిప్రసాద్ లు ప్రశ్నించారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే, వాటిని సాకుగా చూపి ఏకంగా మీడియా కార్యాలయం పై దాడి చేయడం, రౌడీలతో కలిసి ఆస్తులు ధ్వంసము చేయడం దారుణమని పేర్కొన్నారు. ఇది మీడియా పై బెదిరింపులుగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే దాడులకు పాల్పడిన బి ఆర్ ఎస్ మూక పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మహా న్యూస్ కార్యాలయానికి రక్షణ కల్పించడంతోపాటు, కార్యాలయంలో జరిగిన నష్టాన్ని వారి నుంచే రికవరీ చేయాలని, దాడికి పాల్పడిన వారు అందుకు ప్రేరేపించిన వారిపై చట్టపరంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని జాప్ నేతలు కోరారు.

## "అమ్మ" మార్గదర్శనంతో బంగారు కుటుంబాలకు బాటలు వేయండి

- పీ4 కార్యక్రమం లో "అమ్మ "అడుగులు కలపాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



సామాజిక కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు సాధించిన ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ).. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన వినూత్న పీ4 విధానం అమల్లోనూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు.ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ప్రతినిధులు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశతో సమావేశమయ్యారు.పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ఉన్నత విద్య అభ్యసించేందుకు అసోసియేషన్ కృషిచేస్తోందని.. ఏటా దాదాపు 450 మందికి రూ. 18 లక్షల ఉపకారవేతనాలు అందిస్తున్నట్లు వివరించారు. మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను దత్తత తీసుకొని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు వంటివాటిని అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ నగరంలో ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అమ్మ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు భాగస్వామ్యం) వి ధా నా న్ని తీసుకొచ్చిందని.. పేదలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు ఆయా కుటుంబాలకు సరైన మార్గనిర్దేశనం అవసరమని పేర్కొన్నారు. అమ్మ అసోసియేషన్‌తో పాటు సభ్యులు బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా వ్యవహరించేందుకు ముందుకు రావాలని కోరారు. స్వర్ణాంధ్ర ఏ 2047 సాకారానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి అమ్మ అసోసియేషన్ చేయి కలపాలని, పేదరిక నిర్మూలనకు చేయూతనివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు యార్లగడ్డ సుబ్బారావు, కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ప్రస్తుత ప్రెసిడెంట్ గారపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన .. మనస్సుకు హత్తుకున్న నృత్య ప్రదర్శనలు-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన స్టాల్స్ ప్రదర్శన

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఈనాటి కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శనలు మనసును అట్టుకునేలాగా ఆలోచించేలాగా మనస్సును కదిలించేలాగా ఉన్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం ఆవరణలో నిర్వహించిన నల్సా కార్యక్రమంలో భాగంగా సభా ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్సు, సాంస్కృతిక ప్రదర్శించిన శాశ్వతంగా కార్యక్రమాలను ఆహుతులతో కలిసి ఆమె తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ నీటి సమాజంలో బాలలు చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను దర్పణం పట్టేలాగా చెన్నాళ్లు ప్రదర్శనలు ఎంతో ఉదయానికి హత్తుకున్నాయన్నారు ఈ ప్రదర్శనను చూసి పిల్లలపై జరుగుతున్న ఘటనల దృశ్యమాలిక కళ్ళను చెమర్చేలా , ఆవేదనకు గురిచేసేలా చేసిందన్నారు. న్యాయమూర్తిగా ఎన్నో కఠినమైన నిర్ణయాలు తీసుకునే తమ ఉద్యోగ బాధ్యతలు ఉంటాయని వాటిని కూడా అధిగమించి ఈ ప్రదర్శన ఆలోచించేలాగా చేసిందన్నారు. నల్సా చట్టాల్లో మార్పుల పై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఇటువంటి ప్రజా సన్న తో నూతన వరవడి దిశగా తాగడం ఇందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్న అన్నారు. చిన్నారులకు తన ఆశీస్సులని ఇటువంటి ప్రదర్శన చేపట్టడంలో తెరవెనుగా కష్టపడుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్న అని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల సంగీత ఉపాధ్యాయులు కే సుబ్రహ్మణ్యం వారి బృందం చే వీణా నాదం. గిరిజన సంక్షేమ వసతి గృహం కు చెందిన సాయి రత్నం బాలికల బృంద సభ్యులు స్వాగతం సుస్వాగతం గీతానికి నృత్య ప్రదర్శన చెయ్యడం జరిగింది.చిన్నా తల్లి చూడవే నేటి సమాజంలో బాలికల స్వేచ్ఛకు ప్రతిపాదికంగా మారిన పరిస్థితులు దృశ్య రూపంలో ఇచ్చిన గేయానికి నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది.డోలా స్రవంతి బృందంచే ... లంబోదరం సుందరం గేయానికి సంప్రదాయ నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. స్వప్న బృందం వారిచే జానపద గేయానికి నృత్య ప్రదర్శన లోకం మొత్తం నాదే గేయానికి జూనియర్ కళాశాల విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శన ఇచ్చారు.సభా ప్రాంగణానికి చేరుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎన్ శ్రీలక్ష్మి లు మెప్మా, డిఆర్ డి ఏ, వైద్య ఆరోగ్య, ఐ సి డి ఎస్, పోలీసు, న్యాయ సేవాధికార సంస్థ, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్ ప్రదర్శన తిలకించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకింద లబ్ధిదారులకు ఆర్థిక చేయూత, ఉపకరణాలు పంపిణీ, ధృవ పత్రాలను చెయ్యడం జరిగింది.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు ఐదు కోట్ల రూపాయలు మెగా చెక్కు, మెప్మా ఆధ్వర్యంలో 3 కోట్ల 60 లక్షల రూపాయలు చెక్కు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వినికిడి యంత్ర పరికరాలు, వీల్ చైర్, బయేలి లిపి పుస్తకాలు, స్త్రీ నిధి కింద కెమెరా కోసం లక్ష రూపాయలు, ఆర్థికాభివృద్ధి కార్యక్రమం లో అర్సెట్టి నుంచి శిక్షణ పొందిన ధ్రువపత్రాల ను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి నరసింహులు కిషోర్ , డిఎల్ఎస్ఎ సెక్రెటరీ శ్రీలక్ష్మి డి ఆర్ డి ఎ పిడి – ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎమ్ . మురళీకృష్ణ , ఆర్ఎంసి అతను కమిషనర్ ఆర్ వి రామలింగేశ్వర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి. శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధూమ్ర వారాహి దేవి రూపంలో భక్తులకు దర్శనం

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట సమీపాన వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ వారాహి దేవి నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ముడవ రోజు శ్రీ ధూమ్ర వారాహి దేవి రూపములో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు మరియు హోమాలు నిర్వహించారు. శ్రీ ధూమ్ర వారాహి దేవికి దర్బారు సేవ నిర్వహించారు. ముడవ రోజు సుమారు 6000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.తిరుపతి పట్టణానికి చెందిన లాలితపరాయణ మహిళా బృందం వారు ప్రతి సంవత్సరము లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ శ్వేత వరహి దేవికి సారె సమర్పించారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. రెడ్డి అతనిని విచారించగా, ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రూ. 20 లక్షల విలువైన 24 ఎర్రచందనం దుంగలు స్వాధీనం ఒకరు అరెస్టు

ప్రజాభూమి, చంద్రగిరి



తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రంగంపేట మార్గంలో అక్రమ రవాణా చేస్తున్న 24 ఎర్రచందనం దుంగలతో పాటు, వాటిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం నుంచి భాకరాపేట సెక్షన్ నాగపట్ల బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శనివారం తెల్లవారుజామున రంగంపేట – శ్రీనివాస మంగాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి కారు ఆపి ఒక వ్యక్తి దిగి పారి పోతుండగా అతనిని చుట్టుముట్టి అరెస్టు చేశారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారులో 24ఎర్ర చందనం దుంగలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 20 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. దుంగలు సహా అరెస్టు అయిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాస రెడ్డి అతనిని విచారించగా, ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణ,రాయితీ పథకాలపై నిరుద్యోగ యువతకు అవగాహన

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలు నిరుద్యోగులకు అంది స్తున్న రుణ ,రాయితీ పథకాలపై పులివెందుల ఎమ్మార్పీఎస్ యువ నాయకులు సాకే చరణ్ కుమార్, కొమ్ము నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ తరఫున పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పిఎంఈజీపి, ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వము అందించే సబ్సిడీ పథకాల ద్వారా యువతకు అవగాహన కల్పించారు. హార్టికల్చర్ అధికారి మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ రుణాలతోపాటు విత్తనములు, ఎరువులు అలాగే పొలం చుట్టూ కంచె వేసుకొనిటకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకం ద్వారా లబ్ధి గురించి వివరించారు, డాక్టర్ ఎం సుబ్బరాయుడు వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా అందించే రుణాలు 50 శాతం రాయితీ పొందవచ్చని తెలిపారు. డి ఆర్ డి ఎ వెంకట స్వామి మాట్లాడుతూ మహిళలకు అన్ని వ్యాపార రంగాలకు సున్నా వడ్డీతో రుణాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. పులివెందుల ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రమాద బీమా వర్తింపజేసే స్కీంలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ నరసింహులు, ఉపాధ్యాయులు గురునాథం, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నాగమణి, యువ నాయకులు మదూరు గంగాల రాజు, పెద్ద రంగాపురం చిన్న రాజు , అంకాలమ్మ గూడూరు ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ గజ్జల బాబు అన్ని మండలాలకు చెందిన నిరుద్యోగ యువత, రైతులు, మహిళలు, ఎమ్మార్పీఎస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించండి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని ముస్లిం మైనార్టీలకు చెందిన ఈద్గా మైదానంలో ప్రహరీ గోడ నిర్మాణం చేసేందుకు నిధులు మంజూరు చేయించాలని ముల్లా మసీదు కమిటీ అధ్యక్షుడు హిదాయతుల్లా కోరారు. శనివారం పులివెందులలోని టిడిపి కార్యాలయంలో ఉన్న టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లను ముల్లా మసీదు కమిటీ అధ్యక్షుడు హిదాయతుల్లా, టిడిపి మండల కార్యదర్శి పీరా సాహెబ్ ఆధ్వర్యంలో మసీదు కమిటీ సభ్యులు కలిసి ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించాలని వినతి పత్రం అందజేశారు. ఈద్గాకు పూర్వీకులు చుట్టూ కట్టిన ప్రహరీ గోడ పూర్తిగా శిథిలావస్థకు చేరి పోవడంతో ఈద్గా మైదానంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రతి ఎడాది ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు అందరూ కలిసి నమాజ్ చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. కాబట్టి శిథిలావస్థమైన ప్రహరీ గోడ స్థానంలో నూతనంగా ప్రహరీ గోడ నిర్మించేందుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించాలని కోరారు. దీంతో స్పందించిన టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఈద్గాకు ప్రహరీ గోడ నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రహరీ గోడ నిర్మాణంపై మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ దృష్టికి కూడ తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టిడిపి మండల మైనార్టీ కార్యదర్శి పీరా సాహెబ్, మసీదు ఇమాం మౌలానా కరీముల్లా, మసీదు కమిటీ సభ్యులు షేక్షావలి, నౌషాద్ ఆలీ బాష, మహమ్మద్, నజీర్ లు పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పు వల్ల చాపలు తినొద్దు

## వాంతులు వీరేశనాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి, జీలుగుమిల్లి




సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్స్ దిలీప్ సాయి చందు అన్నారు. స్వర్ణ వారి గూడెం పంచాయతీలోని పాములు వారి గూడెంలో అనేకమంది సీజనల్ వ్యాధితో బాధపడడంతో క్యాంప్ శనివారం నిర్వహింప చేశారు. ప్రతి ఇంట్లోనూ సర్వే నిరంత చేశారు. పలువురు వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. విరేచనాలు, వాంతులతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహింపజేసి మందులను అందజేశారు. గత 15 రోజుల నుండి ఈ ప్రాంతంలో చేపలు లభ్యం కావడంతో ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా వ్యాధులు అవకాశం ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రసాదు, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీరాములు, పంచాయతీ ప్రెసిడెంట్ నూప వెంకటేశ్వరరావు లు గ్రామంలో సర్వే నిర్వహింప చేశారు. ప్రతి ఇంటిలోను విరేచనాలు వాంతులు బాధపడుతున్న వారికి తగు సూచనలు చేశారు. క్యాంపులో సుమారు 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. నిలువున్న ఆహార పదార్థాలు, బయటి పదార్థాలు ఎక్కువగా తినవద్దని సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు, కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని చెప్పారు. పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించుకోవాలని, నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, దోమలు లేకుండా కూడా చూసుకోవాలని ఆయన చెప్పారు. వాంతులు విరోచనాలతో బాధపడుతున్న వారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు దగ్గర ఉంచుకోవాలని చెప్పారు.

# ఏలూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోనే సీతారామరావు ఈరోజు బార్ అసోసియేషన్ హాల్ నందు ప్రమాణ స్వీకారం రంగ రంగ వైభవంగా జరిగింది. వైస్ ప్రెసిడెంట్ గా నిస్సాంకం కృష్ణారావు, జనరల్ సెక్రెటరీగా నోముల రాముడు, జాయింట్ సెక్రెటరీగా మహమ్మద్ ఇబ్రహీం షరీఫ్ కోశాధికారిగా సీతారామరాజు, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా విజయభాస్కర్, లైబ్రరీ సెక్రటరీగా కోటారి కృష్ణమోహన్, లేడీ రిప్రిజిరేటివ్గా పుట్ట కనకదుర్గాదేవి, ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఎన్నికల అధికారిగా ఎంవి నారాయణరాజు వ్యవహరించారు. నూతనంగా 10 ప్రమాణం చేసిన అధ్యక్ష కార్యవర్గాన్ని తోటి అడ్వకేట్స్ అభిమానులు పూలమాలతో శాలువాలతో ముంచెత్తి అభినందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు తో పాటు అడ్వకేట్ ఏలూరు వెంకటేశ్వరరావు 50,000 ఏవి నారాయణ 25000 విరాళంగా కోర్టు భవనాల విద్యుత్ సర్వీస్ పునరుద్ధరణకు ఆర్థిక శాఖ అందించారు. అంతకుముందే ఈ సర్వీస్ పునరుద్ధరణకు అధ్యక్షులు కోనే సీతారామరావు లక్ష రూపాయలు ప్రకటించడం జరిగింది.

# కలెక్టరేట్ వద్ద పంచాయతీ కార్యదర్శులు ధర్నా

## కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఏలూరు జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం వద్దు - పంచాయతీ ముద్దు అని నినాదం చేస్తూ శనివారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి, తమకు మధ్య విధాన పరమైన సమన్వయం కుదరక ఒకే చోట ఇష్టం లేకపోయినా విధుల్ని నిర్వహిస్తున్నామని కొన్నిసార్లు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పంచాయతీ కార్యదర్శులు పై జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ పరిపాలనలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో సమయపాలన ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కార్యదర్శిగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. విధుల్లో తగిన సమయం లేకపోవడం వల్ల 24 గంటలు ప్రజల్లో ఉండటంవల్ల కుటుంబంలో గడపటానికి తగిన సమయం ఉండటం లేదని వాపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో కార్యదర్శులకు సమయపాలన కేటాయించాలని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి కూడా వినతి పత్రం అందజేశారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరులోని కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం యంత్రాలు బి.యు లు, సియు లు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశించిన అనంతరం పరిశీలన రిజిస్టర్ లో కలెక్టర్ సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ చల్లన్న దొర , రాజకీయ పార్టీల ప్రతినిధులు యు. బాలానందం (టి.డి. పి), ఏ.రతన్ కాంత్(బిఎస్పి)నెరుసు నెలరాజు(బిజెపి), పి . ఆదిశేషు (సిపి ఎం), ఎస్. బాబు ప్రసాద్, (ఐ ఎన్ సి), వి .స్టాన్లీ బాబు(వై ఎస్ ఆర్ సిపి), కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది రాధా కృష్ణ, తదితరులు ఉన్నారు.

# నిందితునిపై నేరం రుజువు కానందున పోక్సోకేసు కొట్టివేత...

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఫోక్సో కేసులో నిందితునిపై నేరం రుజువు కానందున కేసు కొట్టివేసిన సంఘటన ఏలూరు జిల్లా కోర్టులో చోటుచేసుకుంది. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుట్టాయగూడెం మండలం ముప్పినవారి గూడెంలో 2017 జులై 30వ తేదీన తాడిచర్ల పోతురాజు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన 13 సంవత్సరాల బాలికకు మాయమాటలు చెప్పి ఊరి బయటకు తీసుకువెళ్లి, అత్యాచారం చేశాడని బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్ లో 2017 ఆగస్టు మూడవ తేదీన కేసు నమోదయింది. నిందితునిపై సెక్షన్ 341, సెక్షన్ 376 (2)(1) ఐపిసి మరియు సెక్షన్ 4 ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ అఫైర్స్ యాక్ట్ 2012 సెక్షన్లలో కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు పోతురాజును 2017 ఆగస్టు మూడవ తేదీన పోలీసులు అరెస్టు చేసినారు. అప్పటి ఎస్సై జి.కాళీ చరణ్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్లు కె.బాలరాజు, ఎం.రమేష్ బాబులు కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు చేసి ఏలూరు జిల్లా కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో మొత్తం 18 మందిని విచారించి, నిందితునిపై నేరారోపణ చేశారు. ఈ కేసుపై ఏలూరులోని ఫోక్సో స్పెషల్ కోర్ట్ శనివారం తీర్పుని వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారు నిందితునిపై నేరారోపణ రుజువు చేయలేకపోయినందున నిందితునిపై పెట్టిన ఫోక్సో కేసును కొట్టివేస్తూ జిల్లా జడ్జి కుమారి వాణిశ్రీ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుని తరుపున ప్రముఖ డిఫెన్స్ న్యాయవాది ఉద్దండం యేసుబాబు వాదించారు.

# పీజీ సెట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఇటీవల విడుదల చేసిన ఏపీ పీజీ సెట్ - పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశం కొరకు ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర స్థాయి పరీక్ష- ఫలితాలలో కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనపరిచారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. గిరిబాబు తెలియచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో, ఎమ్ ఎస్ సి జువాలజీ లో రాష్ట్ర స్థాయిలో 16 వ ర్యాంక్ ను సాధించిన నవీన్ కుమార్ ను ప్రిన్సిపాల్ ప్రత్యేకముగా అభినందించారు. ఎమ్ ఎస్ సి జువాలజీ లో వరుసగా 245 మరియు 354 ర్యాంక్ లు సాధించిన సి.హెచ్. జగదీష్ మరియు షేక్ షారూన్ లను, మరియు ఎమ్.ఎ. పొలిటికల్ సైన్స్ లో వరుసగా 214, 249 మరియు 256 ర్యాంక్ లు సాధించిన పి. చంద్రశేఖర్, కే మనోజ్ శ్యామ్ సాయి మరియు జి. హేమ వెంకట సత్యనారాయణ లను కూడా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యం అవుతుందని, విద్యార్థులు స్వతంత్ర భావజాలంతో తమ జీవితములలో ఉన్నత శిఖరములు చేరుకోవడానికి కావాల్సిన పునాదులు వేసుకుంటారని, కావున త్వరలో జరగబోవు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ ల యందు, ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరవలసిందిగా కోరారు. అనంతరం విద్యార్థులకు పీజీ ర్యాంక్ లు రావడంకోసం తర్ఫీదు నిచ్చిన జువాలజీ అధ్యాపకులు డా. ఎం. విజయ్ కుమార్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు టి.వి.ఎస్. దుర్గా ప్రసాద్ లను ప్రిన్సిపాల్ మరియు సహచర అధ్యాపకులు ప్రత్యేకముగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని పీజీ ర్యాంకులు పొందిన విద్యార్థులను అభినందించారు.

# కోట ఎంపీడీవో, పంచాయతీ ఆఫీస్‌లను తనిఖీ చేసిన డీపీవో అనూరాధ

## సీజనల్ వ్యాధుల పట్ల పరమతంగా ఉండాలి

ప్రజాభూమి, కామవరపుకోట



గ్రామాల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్యం, అధికారులు నిర్లక్ష్యం తో మండలంలోని ఏ పంచాయతీ చూసిన ఏముంది దుర్గంధ భరితం తప్ప డిపిఓ అనురాధ అన్నారు. ప్రస్తుత తరుణంలో సీజనల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కోటలో పారిశుధ్యం అస్తవ్యస్త వ్యస్తంగా ఉందని గతంలోని నోటీస్ ఇచ్చామని చెప్పారు. కోట పంచాయతీ కార్యదర్శిపై డీపీవో అనూరాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో షోకాజ్ ఇచ్చినా మారని కార్యదర్శి తీ రు. ఈ రోజు మరోసారి షోకాజ్ ఇస్తున్నా ఏమన్నారు. ఇంకా మారకపోతే సస్పెండే, హనీ హెచ్చరించారు. ఐవీఆర్ఎస్‌లో సచివాలయం 1, 2 లో పారిశుధ్యం బాగోలేదని ప్రజల నుంచి స్పందన ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ 2 పరిధిలో కేవలం 33 % సంతృప్తి వ్యక్తం చేశారు అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సచివాలయం 3 లోనూ అసంతృప్తే, ఎస్వీజే కాలేజ్ వద్ద ఉన్న డంపింగ్ యార్డుతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఉన్న పట్టించుకోవడం సోషనీయం. తీవ్రమైన కాలుష్యంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో వేరే చోటకు మార్చమని చాలా సార్లుచెప్పాను. ఎమ్మార్వో వేరే చోట స్థలం లేదని అంటున్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపల్ డంపింగ్ యార్డుకు ఇక్కడ చెత్త పంపమని గతంలోనే సూచన చేశాను. అయినా పెడచెవులు పెట్టారన్నారు. డీపీవో వస్తే సచివాలయ సిబ్బంది ఎవ్వరూ రాలేదని అసహనం వ్యక్తం చేశారు. - తడిచెత్త ... పొడి చెత్త వేర్వేరుగా వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. - దీనిపై జూలై 1 నుంచి జరిగే గ్రామసభలో ప్రజలకు అవగాహన కల్పించండ , 21 మంది పారిశుధ్య సిబ్బంది ఉన్నా రిక్షాలు ఎందుకు కొనరని ప్రశ్న వీరిశెట్టిగూడెంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం అన్న రంగనాయకమ్మ. ఎంపీడీవో ఎం. సరళకుమారి, రిసోర్స్ పర్సన్ డి. రంగనాయకమ్మ, సర్పంచ్ అనూష భాగ్యరాజ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని కూడా ప్రధాన సెంటర్ లోనిర్మించండి!

## స్థానిక శాసనసభ్యులు బాలరాజుకు వినతి!

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి పోలవరం రోడ్డు విస్తరణలో భాగంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కూడా అమ్మవారి పరిసర ప్రాంతాల్లో నిర్మించండి. ఇంకా కొద్ది రోజుల్లోనే మనం అనుకున్న సమయం ఆసన్నమవుతుంది. విషయానికొస్తే మన రాష్ట్రంలో జాతీయ. రహదారుల విస్తీర్ణంలో భాగంగా గత సంవత్సరం కాలం నుండి మన జీలుగుమిల్లి గ్రామంలో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్నటువంటి గృహ సముదాయములను అలాగే వ్యాపార సముదాయములను తొలగించాలని అధికారులు కొలతలు వేసి ఆ విస్తరణలో పడిన గృహములను వ్యాపార సంస్థలను తొలగించవలసి వస్తుందని తెలియపరచుచున్నారు. అలాగే మన గ్రామ ప్రధాన కూడలి లో ఉన్న జగదాంబ సెంటర్ లో ఉన్నటువంటి జగదాంబ అమ్మ వారి ఆలయము అలాగే వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయములను పూర్తిగా తొలగించాలని పై అధికారులు తెలియపరిచినారు. కనుక ఆ దేవాలయములను తొలగించవలసిన పరిస్థితి ఏర్పడితే ఆ దేవాలయంలను ఎక్కడ పునః ప్రతిష్ఠించాలని గ్రామ ప్రజలు సందేహంలో ఉన్నారు. గ్రామం వెలుపల ఎక్కడ ప్రతిష్ఠించిన ఆ దేవాలయములకు పూర్వ వైభవం గానీ పూజ క్రతులు గాని జరగడం చాలా కష్టంగా ఉంటుంది. కనుక ఈ దేవాలయ ములను ఎప్పటిలాగానే ప్రధాని కూడలి ప్రక్కన ఉన్నటువంటి స్థలములో నిర్మిస్తే పూర్వం లాగానే ఆ దేవాలయములకు పూర్వవైభవం బాగుంటుందని ప్రజలు యొక్క అభిప్రాయం కనుక ఆ స్థలమునకు సంబంధించిన ప్రభుత్వ అధికారులను గానీ ఆ స్థలమునకు సంబంధించిన అధికారులను గాని కానీ గ్రామస్తులు అందరూ కలిసి వెళ్లి అడిగితే ఆ దేవాలయములను అక్కడ నిర్మించడానికి అవకాశం ఉన్నది. స్థానిక శాసనసభ్యులు బాలరాజును కలవడానికి అందరూ సహకరించాలని కోరుతున్నారు. కనుక గ్రామ ప్రజలు అందరూ కూడా ఈ సమస్యను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఒక తాటిపై నిలబడగలరని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# వాగు ప్రమాదంలో మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం...

## పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బుట్టాయగూడెం. మండలంలోని దండిపూడి బైనేరు వాగులో స్నానానికి దిగి, ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. మృతుల కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే బాలరాజు పరామర్శించారు. బైనేరులో స్నానం కోసం దిగి మృతి చెందిన అచ్చియ్యపాలెం పంచాయతీ చిన్న రవ్వవారిగూడెంకి చెందిన ముడివి దేవేంద్రకుమార్, తెల్లం సీతారామరాజు, తెల్లం కిశోర్ మృత దేహాలను సందర్శించి, ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఒకే ఘటనలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను కూటమి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. మృతి చెందినవారిలో సీతారామరాజు భార్య రజినికి ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. అలాగే సీతారామరాజు మూడేళ్ళ కుమార్తెకి అన్ని విధాలా అండగా ఉంటాం అన్నారు. అలాగే రానున్న వర్షా కాలం నేపథ్యంలో జలాశ యాలు, కాలువలు ,చెరువులు పూర్తి స్థాయిలో నీటితో నిండి ఉంటాయని, ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాజా ఘటనా స్థలం వద్ద ఎవ్వరు వెళ్లకుండా ఇక ముందు ఇటువంటి ఘటనలు ఎదురవకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

# దార్తి అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ అవగాహన సమావేశాలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గిరిజనులకు అవగాహన కలిగించేందుకు జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో జరుగుతున్న దార్తి ఆభ జనజాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం బుట్టాయగూడెం, పోలవరం మండలాలలోని మంజులూరు, చింతపల్లి, కల్లుమామిడి లలో గిరిజనులకు గ్రామ సభలు నిర్వహించినట్లు ఐటీడీఏ పీవో కె.రాముల నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది గిరిజన లబ్ధిదారులందరినీ వారికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జన్మన్ అభియాన్ కార్యక్రమం ద్వారా గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు ఈ పథకాలు గిరిజన లందరికీ అందే విధంగా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని పేర్కొన్నారు. తదుపరి కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో జిల్లా అధికారులతో పీఎం జన్మన్ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహాన్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ఖండించారు. స్థానిక పత్రికలకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండుగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదని అన్నారు. ఇటువంటి చర్యలను సమాజం లోని ఏ ఒక్కరు ఆమోదించరని స్పష్టం చేశారు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సంఘీభావం ప్రకటించారు.

ప్రజాభూమి



## అమ్మవారికి రూ.60,000/- విలువైన శతమానాలు బహుకరణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో అగ్రహారం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయం దగ్గర నూతనంగా నిర్మించిన శ్రీ ఉషాసాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారి అమ్మవార్లకి పిఠాపురం అగ్రహారానికి చెందిన వ్యాపారవేత మావుళ్ళపల్లి సూర్య సుబ్రహ్మణ్యం సుబ్బలక్ష్మి కుమార్తె దీక్షిత్ సుధా చేతుల మీదగా రూ 60,000/- విలువైన శతమానాలు వస్తువులు రూపంలో అమ్మవారికి వారి చేతుల మీద గుడి ధర్మకర్తసురవరపు కృష్ణార్జునరావు పురోహితులు సమక్షంలో బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుడి ధర్మకర్త సురవరపు కృష్ణార్జునరావు, సుంకు సుబ్రమణ్యం మావుళ్ళపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం గ్రామానికి చెందిన రాయుడు దొరబాబుకి సేవ రత్న పురస్కారం

### ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీఛార్జ్ యూనివర్సిటీ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన రాయుడు దొరబాబు కు సేవారత్న పురస్కారం దక్షిణ భారతదేశంలో గల ఐదు రాష్ట్రాలలోని వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు వివిధ పురస్కారాలతో సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గాను ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారిచే కర్ణాటక మాజీ మంత్రివర్యులు ఏ. ఎం ఇండస్గేరి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కర్ణాటక డాక్టర్ ఎస్ బి చబ్బీ చేతుల మీదుగా సేవా రత్న పురస్కారాన్ని రాయుడు దొరబాబు అందుకోవడం జరిగిందని తెలిపారుఈ సందర్భంగా పలువురి ఆయనను అభినందించారు.

## పంతం తమ్మి రాజు బాబు కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పంతం తమ్మి రాజు బాబు మేనకోడలు అమ్ము ఇటీవలే మరణించడంతో శనివారం తమ్మి రాజబాబు స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ఈ సందర్భంగా అమ్ము చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి చిన్న వయసులోనే మరణించిన అమ్ము కు ఆత్మ శాంతి కలగాలని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం సత్యనారాయణ, బస్వా చినబాబు, జ్యోతుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## కటకం వెంకటరమణకు దాతల సహకారంతో సమకూరిన రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట




స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన హెర్నియా తో బాధపడుతున్న కటకం వెంకటరమణకు టిడిపి సోషల్ మీడియా సైనికుడు పసుమర్తి సుబ్రహ్మణ్యం స్పందించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంతో ఆ పోస్ట్ ను చూసి స్పందించిన దాతలు సహాయంతో రెండు లక్షల రూపాయలు సమకూర్చడంతో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా బాధితులు వెంకటరమణకు రెండు లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, రెడ్డి సుబ్బారావు, చంద్రు బ్రహ్మరాజు, సుంక విల్లి రమేష్,, ఇప్పర్ల సురేష్, దారా కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

### అన్నవరం దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాలలో

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుకని పంపిణీ చేసిన విద్యా కమిటీ చైర్మన్ ఎస్ దేవి

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం సంస్కృత ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక విద్యార్థిని విద్యార్థులకు సంస్కృత ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎస్. దేవి పాఠశాల కో ఆప్షన్ సభ్యులు పసుపులేటి చక్రధర్, విద్యా కమిటీ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు శనివారం విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లాడి వెంకటేశ్వరరావు .ఏ.ఎల్వి. నారాయణ ఎం ప్రసాద్ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ

### ప్రత్తిపాడు సర్కిల్ పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో అవగాహన ర్యాలీ శనివారం ఏలేశ్వరంలో నిర్వహించారు. ప్రత్తిపాడు సి ఐ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అవగాహన ర్యాలీలో నాలుగు మండలాల ఎస్ ఐ లు యన్ సీ సీ,పలు కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సుమారు వెయ్యి మందితో భారీ ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు, డ్రగ్స్ ను తరిమికొడదాం యువతను కాపాడుదాం అంటూ ఈ సందర్భంగా నినాదాలు చేపట్టారు. అనంతరం ఎస్సార్ సెంటర్ నందు మనవహారంచేపట్టారు. సీఐ సూర్య అప్పారావు ప్రతిజ్ఞ చేపట్టారు.ఏ ప్రయోజనం కోసం ఏ విధంగానూ చట్టవిరుద్ధమైన హానికరమైన మాదకద్రవ్యాలను తీసుకోమని హామీ ఇస్తున్నామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఏలేశ్వరం అన్నవరం రౌతులపూడి ఎస్ ఐ లు లక్ష్మీకాంతం, రామలింగేశ్వరరావు, శ్రీ హరి బాబు, వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు యన్ సీ సీ స్టూడెంట్స్, పాల్గొన్నారు.

## తూ తూ మంత్రంగా సాగిన నగర్ పంచాయతీ కౌన్సిల్ సమావేశం...వచ్చాము రా వెళ్ళాము రా...

**లక్షలాది రూపాయలు ఇష్టం వచ్చినట్లుగా ఖర్చులు పెట్టుకుంటూ..... వాటికి తీర్మానాలు.....**
**ఇది వరస కౌన్సిల్ సమావేశం అంటే...**
**10:30కు మొదలైంది 11 గంటలకు అయిపోయింది....**
**ప్రజా సమస్యలు పట్టని ప్రజాప్రతినిధులు....**
**పట్టించుకోని అధికారులు...**







ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశం తూతు మంత్రంగానే జరిగింది గానీ ప్రజా సమస్యలు జోలికి పోనీ ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం అని ప్రజల వ్యాఖ్యానిస్తున్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజలకు ఉపయోగపడే అనేక సమస్యలతో నగర పంచాయతీ కొట్టుమిట్టాడుతుంటే ప్రజాప్రతినిధులైన కౌన్సిలర్లు వచ్చామా వెళ్ళామా అన్న చందాన సమావేశాన్ని అరగంటలో ముగించి సభ ముగించబడిందన్న చైర్పర్సన్ అలమండ సత్యవతి వ్యాఖ్యానంతో ముగిసింది. ఈ కౌన్సిల్ సమావేశంలో ఏడు అంశాలను ప్రధానంగా సమావేశం ముందుకి పెట్టారు. గతంలో వైసీపీ నాయకులు ఆమోదానికి వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించడానికి మాత్రమే కౌన్సిల్ సమావేశం నిర్వహించి వైసిపి కౌన్సిలర్లను ప్రసన్నం చేసుకొని ముగించారు. నగర పంచాయతీలో పారిశుధ్య సిబ్బంది కొరత మంచినీటి కుళాయిలకు టాపులు బిగించడం, రేయింబగళ్లు వెలుగుతున్న వీధిలైట్లకు పరిష్కారం, మురికి కాలువలను లోతు తో పాటు వెడల్పు చేసే ప్రక్రియ, లింక్ రోడ్డు ఏర్పాటు, రద్దీ గా ఉన్న రోడ్లను అభివృద్ధి, గొల్లలమెట్ట రోడ్డు పునర్ నిర్మాణం, శ్రీనగర్ రోడ్డు పునర్ నిర్మాణం, వీదుల్లో క్రిందికి వేళ్లడు తున్న కరెంట్ తీగల పై చర్యలు, స్లామ్ ఏరియా లో నివసిస్తున్న ప్రజలకు సౌకర్యలు ఏర్పాటు, అప్పన్నపాలెం దిబ్బల్లోకి వెళ్లే రహదారి నిర్మాణం, ఏలేరు కాల్వ పై ఏలేశ్వరం, అప్పన్నపాలెం మధ్య వంతెన పడిపోయి 6 సంవత్సరములు అయిన ప్రజా ప్రతినిధులు పట్టించుకొక పోవడం , కొందరికే ఉపయోగ పడే రోడ్లు ఎందుకు వేసారో ప్రశ్న వేసే ప్రతిపక్ష నాయకులు లేకపోవడం ఈ నగర పంచాయతీ లో ఉన్న ప్రజల దౌర్భాగ్యం అంటూ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఈ నగర పంచాయతీ మెయిన్ రోడ్ లో తూతూ మంత్రంగా నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థను చూసి ప్రతి ఒక్కరూ విమర్శిస్తున్నారు. వర్షపు నీళ్ళు వస్తే ఆ డ్రైనేజీల్లోకి వెళ్లకుండా రోడ్లపైనే నీరు నిలిచిపోవడం తో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్న కౌన్సిలర్లకు మాత్రం ఏమి పట్టడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వందలాది సంవత్సరాలనుండి ఏలేశ్వరం ప్రజలకు ఆక్సిజన్ ఇచ్చే మర్రి చెట్లను వేప చెట్లను వివిధ రకాల చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి చంపేశారు వీటి పాపం ఊరికినే పోదని అలాగే పేద ప్రజలు వ్యాపారాలు సుమారు రెండు సంవత్సరాలు పాటు డ్రైనేజీలతో నిర్మాణం అనే నెపంతో అటకెక్కించారు. చిరు వ్యాపారులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేసి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన ఆశ్రయించినట్లు ఈ స్థలంలో తగువు ఉన్నత న్యాయస్థానంలో ఉంది అనే బోర్డులు తగిలించుకొని యధావిదంగా మరింత అందంగా క్రమంగా కొట్లను నిర్మాణం చేసుకున్నారు. ఆర్ అండ్ బి శాఖ వట్టిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న తిమ్మరాజు చెరువు ప్రధాన కాలువలపై నిర్మాణాలు చేపట్టడం లేక స్లాబులు వేయడం వంటి క్రియలు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోకుండా అధికారులకు చేతులు తెరపడంతో వంటకాలు మూసుకుపోయాయని ప్రజలు రైతులు గగ్గోలు పెడుతున్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు పై రైతాంగం గుర్రుగా ఉంది. ఈ నగర పంచాయతీలో ఉన్న ప్రజాప్రతినిధుల పనితీరు కంచే చేను మేసింది అన్నా సంధానం ఉందని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఇన్ని సమస్యలు ఊరంతా ఉంటే వాటిని పట్టించుకోకుండా వచ్చాం అమ్మ వెళ్ళామమ్మా చందాన కౌన్సిల్ సమావేశం నిర్వహించడం ఎంతవరకు సబవు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి మరో రెండు మూడు నెలల్లో ముగియనున్న మీ యొక్క అధికారాన్ని దయచేసి ఇప్పటికైనా ప్రజల సమస్యల పట్ల ఆలోచన చేసి పరిష్కార మార్గాలను సృష్టించి ప్రజల మన్ననలను పొందాలని లేకపోతే రానున్న దానికి ఎన్నికలలో మీ పరాజయాన్ని పరాకాష్టకు చేరుతుందని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పాదగయా క్షేత్రం దర్శించుకున్న టిడ్కో చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్ దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో శ్రీ రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి అమ్మవార్లను 10వ శక్తిపీఠం పురోహితిక మాతను టిడ్కో చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్ దంపతులు దంపతులు ఈరోజు పాదగయా క్షేత్రంనకు విచ్చేసినారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి, స్వయంభూ శ్రీ దత్తాత్రేయ స్వామివారి, పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవార్ల దర్శనం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది. వేద ఆశీర్వచనం అనంతరం, దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, వారికి శేష వస్త్రాలు, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేయడమైనది. ఈకార్యక్రమంలో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, మురాలశెట్టి సునీల్ కుమార్, సూరారపు సురేష్, మార్నీడి రంగబాబు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీ చెల్లుబోయిన సతీష్, పిఠాపురం సి.ఐ. జి. శ్రీనివాస్, ఎస్.ఐ. వి. మణికుమార్ పాల్గొన్నారు.

## మా ప్రాంత ప్రజలను రేడియేషన్ బారి నుంచి రక్షించండి మహాప్రభు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం బొంగరాల రవిచంద్రన్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ బి.ఆర్.సి. చారిటబుల్ ట్రస్ట్ అండ్ హ్యూమన్ రైట్స్ వారికి పిఠాపురం పట్టణం, అంబేద్కర్ సెంటర్, వస్తాద్ వీధిలో వున్న ఉమర్అలీషా పబ్లిక్ స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు వెలంపేట ఏరియాలో గల బిసి హాస్టల్ ఎదురుగా డోర్ నెం. 11-3-48/ఎ ఇంటిపై ఎయిర్ టెల్ టవర్ చుట్టుప్రక్కల వారి అనుమతి లేకుండా రాత్రికి రాత్రే శెలవు రోజుల్లో ఏర్పాటు చేసియున్నారు. ఈ ప్రాంతము అంతా కూడా మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారు. దీనివలన చుట్టుప్రక్కల ప్రజలకు వృద్ధులు చంటిపిల్లలు గర్భిణీ స్త్రీలకు సదరు సెల్ టవర్ నుండి వచ్చే రేడియేషన్ ప్రభావంనల్ల అనేక అనారోగ్యాలకు గుయ్యే అవకాశం ఉంది. దీని గురించి యావత్తు ప్రజానీకం భయభ్రాంతులకు గురై మానసిక ఆందోళనకు లోనయ్యే అవకాశం ఉన్నది. సదరు విషయమును గురించి పిఠాపురం మునిసిపల్ కమీషనర్ కు, పాడా పి.డి. మేడంకు పిఠాపురం పట్టణ సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారికి వినతి పత్రం యిచ్చియున్నాము. కాని సదరు విషయమును గురించి పై అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకొనియుండలేదు. కావున ఏలినవారు మా వెలంపేటతో పాటుగా రథాలపేట, మాధవస్వామి గుడి ఏరియా, వస్తాద్ వీధి ప్రజలకు కూడా సెల్ టవర్ వల్ల అనారోగ్యాలకు గురయ్యే ప్రభావం ఉన్నందున సదరు విషయమును గురించి తగు చర్యలు తీసుకొని సెల్ టవర్ను తొలగిస్తారని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఉమర్అలీషా పబ్లిక్ స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజల్లో ఎదుగుదల చూసి వైసీపీ వారికి ఏం చేయాలో తెలియడంలేదు

### మాపై బురదజల్లే కార్యక్రమలు చేపడుతున్నారు

### టిడిపి ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో టిడిపి ఆఫీస్ నందు పిఠాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ కూటమి వైఫల్యాలను ప్రజలకు చెప్పాలి అని చెబుతున్న మాజీ మంత్రి బొత్స మీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు దందాలు వైఫల్యాలు ఎన్నో మీకు తెలియవా అడుగు అడిగినా ప్రజాస్వామ్యాన్ని తుంగలోకి తొక్కు అడ్డగోలు కేసులతో అక్రమ సంపాదనతో మీ ప్రభుత్వంలో జగన్ దగ్గర నుంచి మంత్రుల వరకు భారీగా నొక్కేశారు. మీరా ప్రజల గురించి మాట్లాడేది మీ ఐదేళ్ల పాలల్లో ప్రజలను పీల్చి పిప్పి చేసి రకరకాల నరకయాతనకు గురి చేసి ఒకరకంగా ఎమర్జెన్సీ ని తలపించేలా మీ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగింది ఇప్పుడు ప్రజాస్వామ్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తాడంతో ప్రజలందరూ ఊపిరి పీల్చుకుంటున్నారు. ఐదేళ్ల అరాచకానికి స్వస్తి పలికే ప్రజలందరూ సంతోషా లతో ఉన్నారు. మళ్ళీ ఇప్పుడు రాష్ట్రంలో శాంతి భద్రతలు రెచ్చగొట్టడం కోసం ఎక్కడికి అక్కడ జగన్ ఓదార్పు యాత్ర పేరుతో అరాచకం సృష్టిస్తున్నారు. జగన్ ఎక్కడికి వెళ్లినా జనం చావడమే పరిస్థితిగా ఉన్నట్టు తయారైంది. ఇలా అడ్డగోలుగా వ్యవహ రిస్తున్న జగన్ నుఎట్టి పరిస్థితుల్లోని అదుపులో పెట్టాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని బొత్స చెప్పడం విడ్డూరంగా ఉంది మీ ఐదేళ్ల పాలనలో ప్రజలను ఎన్ని రకాలుగా నిలువునా మోసం చేశారు మీకు తెలియదా, పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నో రకాలుగా జగన్ ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచారు. ఆధునీకీకరణకి మోక్షం లేకుండా చేశారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలవరం ప్రాజెక్టును చంపేశారు. ఎన్నో అక్రమాలు అరాచకాలు చేసిన మీరా మోసాల గురించి మాట్లాడేదిమీ మోసాల గురించి మాట్లాడాలంటే రోజులు చాలవునిలువెత్తు మోసాలకి జగన్ ప్రతీక మీ మోసాల భరించలేక రాష్ట్ర ప్రజలందరూ కూడా మిమ్మల్ని బయటకు వెళ్లగొట్టి 11 సీట్లకు పరిమితం చేశారు. మళ్ళీ ఏ మొహం పెట్టుకొని మీరు జనంలోకి వస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండేపూడి సూర్యప్రకాష్ ఎల్లమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బర్ల అప్పారావు నల్ల శీను కొరుప్రోలు శ్రీను బంగారు బాబు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావేదికలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌ. పల్లా శ్రీనివాసరావు ఈరోజు పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన ప్రజలు ప్రత్యక్షంగా తమ అభ్యర్థనలు, సమస్యలను వివరించారు. వాటిని రాష్ట్ర అధ్యక్షులు ఆత్మీయంగా విని, వాటికి వెంటనే పరిష్కార మార్గాలు సూచించారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లా లో సర్క్యూట్ దేవాయ టూరిజం అమలకు యోచన

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో సర్క్యూట్ దేవాలయ టూరిజంను ప్రసాద్ స్కీం కింద అమలు చేసేం దుకు యోచన చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్ల డించారు. శనివారం మామిడి కుదురు మండలం పాశర్లపూడి గ్రామం లో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యాటక రంగ అభివృద్ధికై స్థల సేకరణ కై గుర్తించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికై కొంతమేర స్థలాన్ని కేటా యించడం జరిగిందని దానికి అనుబంధంగా మరింత విస్తరించాలనే కోణంలో స్థల సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్ల డించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో కె మాధవి, తాహ సిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో భవాని, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్డీవో ఏరియా ఆసుపత్రి అకస్మిక తనిఖీ.

## అదనపు ఒపి కౌంటర్ ప్రారంభించండి.

## ఎన్టీఆర్ వైద్య సేవలుపై ఆరా- రికార్డులు తనిఖీ రామచంద్రపురం ఆర్డీవో అఖిల.





ప్రజాభూమి,రామచంద్రపురం.

స్థానిక రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిని ఆర్డీవో దేవరకొండ అఖిల ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి వైద్య సేవల పట్ల వైద్యుల ద్వారా ఆరా తీసి రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా రోగులని అడిగి తెలుసుకున్నారు. బయటి నుంచి వచ్చే ఓపి రోగులకు ఓపి సరిపోవడం లేదని ఆమె దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఆమె మరొక కౌంటర్ ప్రారంభించాలని ఆసుపత్రి సూపరింటెం డెంట్ ప్రవీణ్ ను ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ సరలిని ఆమె నిశితంగా పరిశీలించి ఈ యొక్క వైద్య సేవ ద్వారా రోగులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలతో పాటు ఆహారం రవాణా సదుపాయాలు నిబం ధనలకు అనుగుణంగా సక్రమంగా కల్పించాలని ఈసంధర్భంగా ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ బిల్లులు చెల్లింపు ఔషధాలు సరఫరా, ఔషధాలను ఆసుపత్రి నుండి కాకుండా బయట నుండి కొనుగోలు చేస్తున్నారా? అనే కోణంలో రోగుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రోగుల మన్ననలను చూరగోనాలని ఆమె ఈసంధర్భంగా వైద్యులకు సూచించారు. అలాగే ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో వైద్యులను ఇక్కడ అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ బి. మృత్యుంజయరావు ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ , ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా గా మారిన అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియం: ఎమ్మెల్సీ కుడిపూడి ధ్వజం

ప్రజాభూమి అమలాపురం





జాతీయస్థాయిలో క్రీడాకారులను తయారు చేయాలన్న ఉద్దేశంతో 17 ఎకరాల భూమిలో అమలాపురం పట్నంలో బాలయోగి స్టేడియం ను నిర్మించారని ఈ స్టేడియం ఆవరణలో పది కోట్ల ఖర్చుతో ఇండోర్ స్టేడియంలో నిర్మించారని అలాగే వెయిట్ లిఫ్టింగ్. స్కేటింగ్. రన్నింగ్ ట్రాక్ క్రికెట్ స్టేడియం. షటిల్.బాస్కెట్బాల్. ఆల్ బాడీ బిల్డర్స్ ఏర్పాటు చేశారని స్టేడియం లో ప్రవేశించాలంటే క్రీడాకారులు నగదు చెల్లించాలని స్టేడియం నిర్వాహకులు అంటున్నారని ఎం ఎల్సి కుడుపూడి సూర్యనారాయణరావు ఆరోపించారు. రాత్రి వేళలో గంజాయి బ్యాచ్. స్టేడియం లో చొరబడుతుందని అన్నారు.ఉద్యోగస్తులకు 500. మామూలు వ్యక్తులకు ?1000 ఇస్తేనే స్టేడియం లోకి అనుమతిస్తున్నారని అన్నారు. అలాగే స్కేటింగ్ నేర్చుకునే పిల్లలు వద్ద 1000 రూపాయలు వసూలు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. స్టేడియం పై వస్తున్న ఆరోపణలపై జిఎంసి బాలయోగి తనయుడు అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ స్పందించాలని కోరారు. అలాగే పిల్లలకు. ఔత్సాహిక క్రీడాకారులకు ఉచితంగా ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు.. ఈ సంఘటనలపై ఏపీ క్రీడల శాఖ మంత్రి. శాప్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని మీడియాకు ఎమ్మెల్సీ తెలిపారు..

# కౌలు రైతులకు రుణాలు అందించే విషయంలో ఉపేక్షించే ప్రశ్న లేదు.

## తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వి ప్రశాంతి స్పష్టత.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో కౌలు రైతులకు రుణాల అందించే విషయం లో ఉపేక్షిస్తే కుదరదని కాకినాడ, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు అధికారులకు జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి స్పష్టం చేశారు.

శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 6వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ, జిల్లాస్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా తొలుత 5వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, చర్య అనంతర నివేదిక పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని సహకార సంఘాల రికార్డులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. కార్యకలాపాలు నిర్వహించని, మనుగడ లో లేని సొసైటీ ల విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలు, కో ఆపరేటివ్ సొసైటీ నిబంధనల మేరకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. నిబంధనలు పాటించకుండా పని చెయ్యటంలో వైఫల్యం కలిగిన సొసైటీలను రద్దు చేసి, నగదు లావాదేవీలు, అనుబంధ రికార్డులు, ఇతర కార్యకలాపాలకు చెందిన రికార్డులు సీజ్ చెయ్యాలని ఆదేశించారు. రికార్డులని పరిశీలించి తిరిగి పునరుజ్జీవనం కు అవకాశం ఉన్న సొసైటీ ల కార్యకలాపాలు మనుగడ లోనికి తీసుకొని రావడం పై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు.అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు జూలై నుండి డిసెంబర్ వరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల యొక్క వ్యవస్థ నూరుశాతం కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందని జిల్లా సహకార అధికారి ఎమ్ వి వెంకట రమణ తెలిపారు. సొసైటీ సభ్యులకు సంబంధించి 89 శాతం ఈ కేవైసీ పూర్తి చేశామని తెలియ చేశారు. మిగిలిన 11 శాతం ను కూడా ఈ- కేవైసీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలనీ కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో విధులు నిర్వహించే కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు సంబంధిత సీఈఓ లకు కూడా రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీ ఇతర అనుబంధ లావాదేవీలు , సొసైటీ కార్యకలాపాలు పై అవగాహన పెంచే ప్రక్రియ లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందించే డిసిసిబి బ్యాంకు కౌలు రైతులకు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని, ఇందుకు సంబంధించి కారణాలు వివరించాలని కలెక్టర్ పి ప్రశాంతి ప్రశ్నించారు. పంట సాగుదారుల హక్కుల కార్డులు (సిసిఆర్సి కార్డులు) ఉన్నా, కోపరేటివ్ సొసైటీలలో సభ్యులుగా ఉన్న కౌలు రైతులకు ఖచ్చితంగా వ్యవసాయ రుణాలు ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరం డిసిసిబి బ్యాంకులకు కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే విషయంపై నిర్దుష్ట లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు కల్పించే అంశంపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని వివిధ కోపరేటివ్ సొసైటీలకు సంబంధించిన భూ సమస్యలపై కలెక్టర్ సమీక్షించారు. భూ వివాదాలు ఉన్న సహకార సంఘాల ద్వారా నిర్మిస్తున్న భవనాలకు చెందిన రిజిస్ట్రేషన్లు, టౌన్ ప్లానింగ్ అప్రూవల్ లను నిలుపుదల చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# కూటమి పాలనను విమర్శించే నైతిక హక్కు వైసీపీకు లేదు

## జగన్ కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రావాలి.
## హామీలు అమలు చెయ్యకే 11 సీట్లకు పరిమితం చేశారు.
## ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళతారు.
## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కారు.
## వైసీపీపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



కూటమి ప్రభుత్వ పాలనను విమర్శించే నైతికత, స్థాయి వైసీపీకు లేదని, గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పినా వైసిపి వాళ్లు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. శనివారం రామచంద్రపురంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు మదన పడుతూ వారి ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గుర్తు చేస్తూ (రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) పేరుతో వైసీపీ నాయకులు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు సైతం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.. వైసీపీ నాయకులకు కనిపించుట లేదా.. అని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు, పింఛన్లు పెంపు, మహిళలకు దీపం పథకం, మహిళల గౌరవం పెంచేలా తల్లికి వందనం అమలు చేశాం. ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణం,త్వరలో అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ అమలు చేస్తాం. దేశంలో అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే మా నాయకుడు సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల హామీల్లో లేని ఎంఎస్ ఎంఈ లు ద్వారా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం. ఉద్యోగం కోసం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిగా అవకాశాలు కల్పిస్తుమన్నారు. అలాగే పేదవారి ఆకలి తీర్చేందుకు పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వైసీపీ హయాంలో 134 ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని ఆక్షేపించారు. నా ఎస్సీ.. నా బీసీ. నా మైనారిటీలు.. అంటూ జగన్ వారి పథకాలన్నీ ఎత్తేసారని విమర్శించారు. ఆంధ్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేశారు, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు.. ఐదేళ్లలో ఒక నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్నారు. ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా డమ్మీ కార్పొరేషన్లు పేరుకు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉపాధి చేస్తే అది సంక్షేమమా అంటూ నిలదీశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు సైతం తుంగలో తొక్కారు.. ఇదేనా మీరు చేసిన పాలన అంటూ ప్రశ్నించారు. దశలవారీగా మద్య నిషేధం అంటూ ప్రాణాంతక 'జె' బ్రాండ్లు ప్రవేశపెట్టి ఎంతోమంది ఊపిరి తీశారు. రాష్ట్రాన్ని ఆర్థిక దివాలా తీయించి 10 లక్షల కోట్ల అప్పుల భారం మా ప్రభుత్వం నెత్తిన పెట్టారు. పేదల బియ్యాన్ని కూడా పక్కదారి పట్టించి బియ్యం మాఫియా ద్వారా విదేశాలకు అమ్ముకున్నారు. గంజాయి, బెట్టింగ్ కు పాల్పడి చనిపోయిన వారిని పరామర్శలు చేస్తూ, విగ్రహాలు పెడుతూ సభ్య సమాజానికి ఏం నేర్పిస్తున్నారు అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రానికి అత్యధిక టాక్స్ కట్టే జాకీ,కియా,అమర్ రాజా వంటి పెద్ద పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు ఇదేనా మీరు చేసిన అభివృద్ధి అంటూ నిలదీశారు. ప్రపంచంలోనే మేటి అయిన రాజధానిని అమరావతిలో నిర్మించి భావితరాలకు, ప్రజలకు అంకితం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మాణం, నూతన పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతాం.. అభివృద్ధి మా ప్రధాన అజెండా.. వైసీపీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గేలా పి4 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థిక సమానత్వం సాధించేలా కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు.

# అన్నా క్యాంటీన్లు సమర్దవంతంగా పనిచేయాలి: నాణ్యతా ప్రమాణాలుపై ఆరా.

## వలస కూలీలకు అన్నా క్యాంటీన్లు ఆసరా
## ఆర్డిఓ దేవరకొండ అఖిల

ప్రజాభూమి,రామచంద్రపురం.






అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా పనిచేస్తున్న అన్నా క్యాంటీన్లు సమర్థవం తంగా పనిచేయాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల అన్నారు శనివారం స్థానిక అన్న క్యాంటీన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానాన్ని మహా భాగ్యంగా భావించాలన్నారు కేవలం రూ 5 లకే ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం ఆషామాషీ కాదని నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా ఆర్టిజిఎస్, ఐ వి ఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తుందన్నారు. క్యాంటీన్లో మెనూ ప్రకారం సమయపాలన పాటిస్తూ నాణ్యత ప్రమాణాలతో తాజాగా భోజనాన్ని వడ్డించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. భోజన నాణ్యత, లబ్ధిదారులు అడిగి తెలుసుకోగా వారు భోజ న నాణ్యత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించి దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు . ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్నా క్యాంటీన్లు నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు.విధ రంగాలలో జీవనోపాధి పొందుతున్న చివరి స్థాయి కార్మికులు అన్న క్యాంటీన్లను ఆశ్రయించి ఆకలి తీర్చుకుంటు న్నారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ఆమె తెలిపారు. దిగువ స్థాయి రోజువారి చిరు వ్యాపారస్తుల పాలిట ఈ క్యాంటీన్లు ఒక వరంగా మారి ఆకలిని తీర్చడంలో కీలక భూమిక పోషిస్తు న్నాయన్నారు అన్ని వర్గాలకు చెందిన పేదలు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు హోటళ్లకు వెళ్లే ఆర్థిక స్తోమత లేని వారు ఒక్కసారైనా అన్నా క్యాంటీన్లో తిందాం అనే ఆసక్తితో ఆటో డ్రైవర్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, ఇతర చిరు వ్యాపారులు. తాపీ కార్మి కులు, కార్పెంటర్లు, ప్లంబర్లు, పెయింటర్లు, నిరుద్యోగులు, వలస కూలీలకు క్యాంటీన్లు ఆసరాగా మారి ఆదరాభి మానాలను చూరగొ%శీ%టు న్నాయన్నారు విద్యార్థులు గదులు అద్దెకు తీసుకుని ఉంటున్న. వారంతా అన్న క్యాంటీన్లనే ఆశ్రయిస్తు న్నారన్నారు నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధ రించినట్లు తెలిపారు. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతా వరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ఆర్డీవో వెంట తాసిల్దార్ బి. మృత్యుంజయరావు ఆ పలువురు పాల్గొన్నారు

# ప్రజలతో మమేకమై కూటమి సంక్షేమం అభివృద్ధి వివరిద్దాం

## జూలై 2 నుంచి మై -టి డి పి యాప్ ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణ.
## పార్టీ శ్రేణులతో టిడిపి నేతలు మంత్రి తండ్రి సత్యం, గన్ని కృష్ణ లు.



ప్రజాభూమి, రామచంద్రపురం.

కూటమి ఏడాది సుపరిపాలన తొలి అడుగు ప్రత్యేక సమావేశం శనివారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ లో టిడిపి నేత మంత్రి తండ్రి సత్యం అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఆయన అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన మండల, పట్టణ కమిటీ, క్లస్టర్లు, యూనిట్ ఇన్చార్జిలు , బూత్ ఇన్ఛార్జిలు, గ్రామ,వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీలను సభలో పరిచయం చేశారు.ఈ సందర్భంగా సభలో కమిటీలకు ఆమోదం తెలిపారు. అనంతరం సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీలన్నీ 90 శాతం నెరవేర్చామని, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిపై జూలై 2 నుంచి గ్రామ గ్రామాన, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధిని వివరించాలన్నారు. "మై టి డి పి " యాప్ ద్వారా ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తీసుకొని యాప్ లో పొందుపరచాలన్నారు. ఏడాదిలో చేసిన అభివృద్ధిని, భవిష్యత్తులో చేపట్టే సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గుంతల రోడ్ల పూడ్చివేత, డీఎస్సీ నియామకాలు, దీపం పథకం, తల్లికి వందనం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలు నెరవేరుస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,



స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. గత వైసిపి పాలనలో చేసిన అప్పులు, ఆర్థిక ఇబ్బందులు అధిగమించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కూటమి పార్టీకి వెన్నుదన్నుల నిలిచిన ప్రజలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. జగన్ ఒక నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీలో పనిచేయడం ఒక అదృష్టంలా భావించి ముందుకు సాగాలన్నారు. రామచంద్రపురం ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ అభివృద్ధిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక చొరవ తీసుకుని, ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేశారన్నారు. నిబద్ధత కలిగిన నాయకుడిగా మంత్రి సుభాష్ ప్రభుత్వపరంగా కాకుండా, వ్యక్తిగతంగా జాబ్ మేళాలు, మహిళలకు ఉపాధి కల్పించే శిక్షణలు, నిరుపేదలకు ఆర్థిక సహాయం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు పింకే సాంబశివరావు, సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, సిర్రా సురేష్, వనం వీరబ్రహ్మంతో పాటు, కాజులూరు కె. గంగవరం, రామచంద్రపురం మండలాల ఎన్నికల ఇన్చార్జిలు అద్దంకి శ్రీనివాస్, ముత్యాల వెంకటరావు, పంతాడి రాజు, కొప్పిశెట్టి మాధవరావు తదితరులు సుపరిపాలన తొలి అడుగు విజయంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వచ్చారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివి ప్యాట్లు గోదాములకు పటిష్టభద్రత

## కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వి వి ప్యాట్లు గోదాములకు పటిష్ట భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎయి మ్స్ కళాశాల మూడవ అంతస్తు నందు భద్రపరి చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వివి ప్యాట్ల పరికరాల అమర్చిన గోదామును ఆయన గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతిని ధులతో కలిసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల స్థితిగ తులను పరిశీలించి, భద్రతకై చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణం గా పటిష్ట భద్రతా నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిం దని, అనునిత్యం రెవెన్యూ, ఎన్నికల సిబ్బంది అగ్నిమాపక పోలీస్ శాఖల అప్రమ త్తంగా ఉండాలని అధి కారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా గోదాముల వద్ద సీసీ కెమెరాల పనితీరు, అగ్ని మాపక దళ పరిక రాల ఏర్పాటును పరిశీలిం చారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతకాలు చేశారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణ తో గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రతినెల సాధా రణ తనిఖీలు నిర్వహిం చడంతోపాటు ప్రతి మూడు మాసాలకు ఒకసారి గుర్తింపు పొంది న రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదాము లలోనీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర పరిక రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంద న్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున వడ్డీ నాగేశ్వరరావు, తెలుగు దేశం తరపున డి రమణ కుమార్ డిఆర్ఓ రాజకుమారి ఉప తాసిల్దార్ శివరాజ్, అగ్ని మాపక పోలీస్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 25 వ కడప జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల

ప్రజాభూమి పోరుమామిళ్ల :




భారతదేశంలో ఆనాటి స్వాతంత్ర ఉద్యమం నుండి ఈనాటి వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని పేద బడుగు బలహీన వర్గాల కోసం , విద్యార్థి యువజన విద్యార్థి యువజన శ్రామిక ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, లు ఆటోలకు ఫ్లెక్సీ పోస్టర్లు అంటించి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రాజెక్టుల సాధన కోసం పోరాటానికి జిల్లా మహాసభలో బద్వేల్ పట్టణంలో వేదిక కానున్నాయి ఈ మహాసభలకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఓబులేసు, జగదీష్, శివారెడ్డి, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ,కౌన్సిల్ సభ్యులు పార్టీ సభ్యులు, కార్మిక,కర్షక, పేద బడుగు బలహీన వర్గాల కు చెందిన ప్రజలు జిల్లా వ్యాప్తంగా నలుమూల నుంచి అధిక సంఖ్యలో బద్వేల్ పట్టణంలో జరుగు భారీ ర్యాలీ,బహిరంగ సభకు రావాలని కోరుమామిళ్ల మండల సమితిగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ, చెన్నయ్య, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, ఆటో నాయకులు చంద్ర, జయన్న, మౌలాలి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట



వైఎస్ఆర్సిపి మండలమైనారిటీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఇంట్లో ఇటీవల జరిగిన కుమార్తె వివాహానికి హాజరు కాలేక పోవడంతో శనివారం నాడు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జాకీర్ హుస్సేన్ ఇంటి వద్దకు వెళ్లి నూతన వధూవరులను వారి కుటుంబాన్ని శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా ఆరోగ్యంగా సాగాలని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఇంటి వద్దకు వచ్చిన ఎమ్మెల్యే గారికి స్వాగతం పలుకుతూ బాణాసంచా పేల్చి పూలమాలవేసి దుశ్శాలతో సత్కరించి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కలిసి ఎమ్మెల్యే గారితో ఫోటోలు దిగారు అనంతరం కొద్దిసేపు వారితో ఎమ్మెల్యే ముచ్చటించడం జరిగింది ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వధూవరులను ఆశీర్వదించేందుకు మా ఇంటికి ఎమ్మెల్యే గారు వచ్చి ఆశీర్వదించడం మాకు గర్వకారణం ఇది మా కుటుంబానికి ఎంతో గౌరవంగా ఉంది అని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముస్లిం సోదరులు గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ కొండ మాస పల్లి సర్పంచ్ శివ నారాయణ రవి రెడ్డి,పాల్గొన్నారు.

## ఇమాం నగర్ లో తాగునీటి ఇబ్బందులు తొలగించండి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని ఇమాం నగర్ లో ఉన్న తాగునీటి ఇబ్బందులను తొలగించాలని టిడిపి యువనేత యాసిన్ కోరారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో ఉన్న కార్యదర్శి మాధవరెడ్డిని టిడిపి యవనేత యాసిన్ కలిసి ఇమాం నగర్ లో రెండు రోజుల నుండి తాగునీటి సరఫరా కావడం లేదని ఫిర్యాదు చేశారు. రెండు రోజులు నుండి తాగునీరు రాక పోవడంతో అ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీంతో పంచాయతీ ఈఓ వాటర్ స్కీమ్ సిబ్బందిని పిలిపించి తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇమాం నగర్ కాలనీకి వెంటనే నీటిని సరఫరా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అయా ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకొని రావాలని ఈవో కోరారు. వాటర్ స్కీమ్ సిబ్బంది ప్రతి రోజూ ఆయా ప్రాంతాలను పరిశీలిస్తూ తాగునీరు రాని ప్రాంతాలను గుర్తించి నీరు సరఫరా అయ్యేలాగా పనులు చేపట్టాలని ఈవో మాధవ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని జడ్పీటీసీ తనిఖీ- మౌలిక వసతులపై ఆరా

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక గురుగు వీధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి తనిఖీ నిర్వహించారు. శనివారం అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. అలాగే ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు పిల్లల తల్లిదండ్రులకు సక్రమంగా అందుతున్నాయా? అనే వాటిని అడిగా తెలుసుకున్నారు. ఎవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జడ్పీటీసీ, అంగన్వాడీ టీచర్ ని సూచించారు. మండల గ్రాంట్ నిధుల కింద అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతులు, ఇతరత్రా పనులను ఎంపిటిసి పద్మా రాజ్ కుమార్ పూర్తి చేశారు. ఈ పనులపై జడ్పీటీసీ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హసీన తదితరులు పాల్గొన్నారు.

## ద్వి చక్ర వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి - సీఐ. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



ద్వి చక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీఐ. నరసింహులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలో పలు చోట్ల వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి రికార్డులు లేని వాటికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అతి వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని సూచించారు. వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలని చెప్పారు. లైసెన్సులు కలిగిన వారు మాత్రమే వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో ఏఐ పాత్ర విభజించలేనిది

ప్రజాభూమి, వేంపల్లె



దైనందిన జీవితంలో ఏఐ పాత్ర విభజించలేనిదని ఎస్కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి పేర్కొన్నారు. స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం కృష్ణవేణి గనిజజీవితంలో ఏఐ అప్లికేషన్స్ పై ఒకరోజు వర్క్ షాప్ ఆన్ లైన్లో ప్రసంగించారు. ఇంత వరకు పరిశోధనలకు బహుళ జాతి కంపెనీలకు పరిమితమైన ఏఐ నేడు ఇంటింటా ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధాన పాత్ర నిర్వహించబోతున్నదని విద్యార్థులకు తెలియజేశారు. ఏఐ ను నిజజీవితంలో ఉపయోగించుకోవడం ద్వారా అనేక సమస్యలను అతి సులువుగా గృహిణులకు మరియు మిగతా వారికి ఎంతో దోహదపడుతుందని ఆమె తన ప్రసంగములో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర ముఖ్య అతిథిగా, పాల్గొనగా కళాశాల కంప్యూటర్ విభాగ అధిపతి ఎన్. కిరణ్మయి కంప్యూటర్ అధ్యాపకులు షేక్ షఫీవుద్దీన్ లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. వీరితోపాటు కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ నాగలక్ష్మి దేవి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ ,డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ లో కిరికిరి వద్దు -కోత పెడితే ఊరుకునేది లేదు- కూటమి ప్రభుత్వానికి వేలూరు హెచ్చరిక

### పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద పంపిణీ చేయనున్న అన్నదాత సుఖీభవ పథకంలో ఎలాంటి కిరికిరి చేయవద్దని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే రైతు పెట్టుబడి కింద ప్రతి ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కానీ ఇంతవరకు నయా పైసా కూడా రైతులకు దక్కలేదన్నారు. ఇదిగో అదిగో అంటూ కాలం గడుపుతున్నాడని ఎద్దేవా చేశారు. వాస్తవానికి మే చివరిలో రైతులకు డబ్బు చెల్లించాల్సి ఉందన్నారు. కానీ జూన్ మొదటి వారము, 12వ తేదీ అన్నారు. వారు నిర్దేశించిన గడువు పూర్తయినా ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కాలేదన్నారు. ఈ నెలాఖరకు పంపిణీ చేస్తామని అధికార పార్టీ నాయకులు చెబుతున్నా అందుకు స్పష్టత లేదన్నారు. జూలై మొదటి వారంలో చెల్లిస్తారన్న వార్తలు కూడా వినవస్తున్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ మొదలు కావడం, అదును పదును కలిసి రావడంతో రైతులు కూడా వివిధ పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. కానీ ఇంతవరకు మొత్తం వేయలేదని ఎప్పుడు వేస్తారో కూడా కూటమి ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో కోత పెడితే ఊరుకునేది లేదని ఆయన తీవ్ర స్థాయిలో ప్రభుత్వాన్ని హెచ్చరించా రు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం 3 విడుతల గా చెల్లిస్తామని ఇదివరకే చంద్రబాబు ప్రకటించార న్నారు. ఈ లెక్కన ఏడాదికి 15000 చెల్లిస్తారని, కేంద్రం పిఎం కిసాన్ పథకం ద్వారా అందించే 6000 రూపాయలు కలుపుకుంటే మొత్తం 21,000 అవుతుందన్నారు. కేంద్రం అందించే పీఎం కిసాన్ మొత్తం కాకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏకంగా రెండు విడతలుగా కలిపి మొత్తం 20వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం కూడా రైతు పెట్టుబడి సాయం కింద ఏటా 12,500 చెల్లి స్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారన్నారు. అప్పుడు కూడా రైతులకు ఐదు వేల రూపాయలు కోత విధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కూటమి ప్రభుత్వం చేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మీడియాపై దాడులు అత్యంత హేయం

**మహాన్యూస్ కార్యాలయంపై దాడి భావ ప్రకటన స్వేచ్ఛకు తీవ్ర విఘాతం**
**ఖండించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు కేపీ.కుమార్**
**నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**

ప్రజాభూమి, అనంతపురము:



హైదరాబాద్ లో మహాన్యూస్ కార్యాలయంలోకి బిఆర్ఎస్ మూకలు దుర్మార్గంగా జొరబడి దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి దాడులు భావ ప్రకటన స్వాతంత్రానికి తీవ్ర విఘాతమని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాభూమి దినపత్రిక అనంతపురం యూనిట్ ఎడిటర్ కేపీ.కుమార్ తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగపరంగా ఇలాంటి దుశ్చర్యలు సహించరానివని, ప్రజాస్వామ్య మనుగడను ఇలాంటి దుర్మార్గపు చర్యలు ప్రశ్నార్థకంగా మారుస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల పక్షాన వార్తలను ప్రచురించడం, ప్రసారం చేయడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఫోన్ ట్యాపింగ్ అన్నది వార్తల సేకరణలో ఒక భాగమని, ఈ క్రమంలో చట్ట పరిధి దాటి దౌర్జన్యాలకు, భౌతిక దాడులకు, కార్యాలయాలపై విధ్వంశాలకు పాల్పడడం భావ ప్రకటన స్వేచ్ఛ గొంతు నులమడమేనని అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్య పోకడలను అపహాస్యం చేసినట్లేనన్నారు. వార్తల ప్రసారం ప్రచురణతో ఇబ్బంది కలిగినట్లయితే.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వార్తా సంస్థలకు సంబంధించిన కార్యాలయాలకు ఫిర్యాదు చేయవచ్చని, ఇలాంటి దాడులు క్షమార్హం కావని, కనుక నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు దేశంలో రాష్ట్రంలో పదేపదే పునరావృత్తం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ... జర్నలిస్టులకు ఎలాంటి వ్యక్తిగత రాగద్వేషాలు ఎవరికైనా ఉండవని గుర్తించాలని హితవు పలికారు. మహాన్యూస్ సంస్థకు రక్షణ కల్పించాలని, స్వేచ్ఛగా జర్నలిస్టులు విధులు నిర్వర్తించేలా చట్టపరంగా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు

## శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పేద ప్రజలకు అన్నదానం చేయడంలోనే ఎంతో సంతృప్తి, సంతోషం లభిస్తుందని శ్రీ షిరిడి సాయిబాబా సేవ సమితి పాలకవర్గం అధ్యక్షులు కే.వీరనారాయణ, ఉపాధ్యక్షులు టిసి. నారాయణరెడ్డి, కార్యదర్శి సి.రామలింగయ్య, ఉప కార్యదర్శి జి సి.నాయుడు, కోశాధికారి జె. సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా మా ఆలయంలో ప్రతిరోజు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తదుపరి గురువారం మాత్రం 500 మందికి అన్నదానం చేస్తున్నామని తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా మా సేవా సమితి తరపున ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.తదుపరి శిరిడీలో జరిగే విధంగా మా ఆలయంలో ప్రతి గురువారం సాంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా ఇటీవలే శివాలయ నిర్మాణం కూడా దాతల సహాయ సహకారంతో నిర్మించడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి ఆసక్తి గల దాతలు నేరుగా ఆలయంలో సంప్రదించాలని తెలిపారు.పేద ప్రజలు కూడా బాబా గుడిలో నిర్వహిస్తున్న ఈ సేవలకు వారు కృతజ్ఞతలు కూడా తెలిపారు.

## జూలై 2 న శ్రావణమాస ఉత్సవాలపై గండిక్షేత్రం లో ధర్మకర్త మండలి సమావేశం

### - గండి దేవస్థానం ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణతేజ

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం లో శ్రీ వీరాంజనేయ స్వామి జూలై నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 28 వరకు జరుగు శ్రావణమాస ఉత్సవాల ఏర్పాట్ల పై గండిక్షేత్రంలో ధర్మకర్త మండలి సమావేశం నిర్వహించనున్నట్లు గండి దేవస్థానం ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సమావేశంలో శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించిన వివిధ ఏర్పాట్ల పై, కార్యక్రమాలపై, భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్ల పై సమావేశంలో చర్చించనున్నట్లు వారు తెలిపారు. అలాగే అదే రోజు శ్రావణ మాస ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లకు టెండర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, చలువ పందిల్లు, భారీకేడ్లు ఏర్పాటు, ఫోటోలు, వీడియో రికార్డింగ్ లు, స్వాగత ఆర్చీలు , మరియు ప్రత్యేక భజంత్రీలు ఏర్పాట్లకు సంబంధించి సీల్డ్ టెండర్లు, మరియు దేవస్థాన ఆవరణలో తాత్కాలిక దుకాణాలు పెట్టుకుని వ్యాపారం చేసుకొనుటకు ఖాళీ స్థలమును ప్లాట్లు గా విభజించి సదరు ప్లాట్లను గండిక్షేత్రం లోని కార్యాలయం నందు జులై 2 వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. టెండర్ దారులు వేలం పాటలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు.

## పట్టణంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి

### - అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షులు చైతన్య కుమార్

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అఖిల భారత రజక సంఘం కడప జిల్లా అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చైతన్యకుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం వేంపల్లె పంచాయతీ కార్యాలయం నందు నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఈవో మాధవ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. వేంపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం మీద తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయనతో చర్చించారు. గత కొన్ని నెలలుగా పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని, దీంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాగే వేంపల్లి లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటి కారణంగా పాదచారులు, స్కూలుకు వెళ్లే పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక మెయిన్ బజార్, నాలుగు రోడ్ల కూడలి, బాలుర, బాలికల పాఠశాలల వద్ద ఆవులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను, వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఆవులకు సరైన మేత లేక పోవడంతో రోడ్ల మీద ప్లాస్టిక్ కవర్లు తింటూ వాటి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయని అన్నారు. ఆవులను వెంటనే గోశాలలకు తరలించే ప్రయత్నం చేయాలని ఈఓ నీ వారు కోరారు. అనంతరం ఈవో మాధవ రెడ్డి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని తెలిపారు. ఈవో ను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రాయుడు, మహేంద్ర, చక్రధర్, రాజు తదితరులు ఉన్నారు.

## దేవుని కడప, ఒంటిమిట్ట ఆలయాలను పరిశీలించిన టిటిడి జేఈవో

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కడప జిల్లాలోని దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం పరిశీలించారు. కడప, ఒంటిమిట్ట ఆలయాల పరిధిలో శనివారం ఆయన వేరువేరుగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. త్వరలోజరుగనున్న బాలాలయం కోసం ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆలయ గర్భాలయంలో, పోటు గదిలో వర్షం నీరు లీకేజీలు లేకుండా చూడాలని, విద్యుత్ పాత వైర్లు తొలగించి కొత్త వైర్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గర్భాలయంలో పైభాగాన ఉన్న



కాలం చెల్లిన కొయ్య దంతెలను తొలగించే అంశం, ఆలయంలో అవసరమైన గ్రానైట్ పనులు, పోటు పెంపు, పీఏసీ వద్ద లిఫ్ట్ ఏర్పాటు, ఆలయం చుట్టూ రోడ్ల విస్తరణ, విలువైన వస్తువులు భద్రపరుచుకునేందుకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు, భక్తులకు సౌకర్యవంతంగా పార్కింగ్, నూతన వాహన మండపం, తదితర మరమ్మతుల పనులపై నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు.పుష్కరిణి వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ అధికారులకు సూచించారు.అనంతరం ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి వారి ఆలయం పరిసరాలలో జరుగుతున్న పనులపై జేఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మరింతగా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద భక్తులకు కనిపించేలా శంఖు చక్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఆలయం సమీపంలో 27 నక్షత్రాలు చెట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఒంటిమిట్ట ఆలయ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప మునిసిపల్ కమీషనర్ శ్రీ మనోజ్ రెడ్డి, ఎస్.ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వేంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, ఈఈలు శ్రీ నాగరాజు, శ్రీమతి సుమతి, పలువురు అధికారులు, ఆలయాల అర్చకులు, ఆలయ ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి


# మార్కాపురం మీదుగా తిరుపతికి ప్రత్యేక రైలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మీదుగా తిరుపతి ప్రత్యేక ట్రైన్ ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. "జులై నెల 4,11,18, 25 తేదీల్లో నాందేడ్ నుంచి ప్రారంభమై నిజామాబాద్, నడికుడి, వినుకొండ, మార్కాపురం, నంద్యాల, కడప మీదుగా తిరుపతిచేరు కుంటుంద న్నారు. నాందేడ్లో 16:30 గంటలకు బయలుదేరి మార్కాపురం మరుసటి రోజు సాయంత్రం 3:00 గంటలకు చేరుకుంటుందన్నారు

# పాస్టర్ పై కఠిన చర్యలుతీసుకోవాలి హిందూ చైతన్య వేదిక సభ్యులు డిమాండ్

## పట్టణ ఎస్ఐ సైదు బాబు కు ఫిర్యాదు చేసిన హిందూ చైతన్య వేదిక సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రిష్టియన్ మతంకు చెందిన పాస్టర్ షాలేంరాజు హిందూ మహిళలు మల్లెపూలు పెట్టుకున్న ఆడవారు బజారు సంభందులు అని మాట్లాడటం జరిగింది. ఈ వ్యాఖ్యలు రెండు తెలుగు రాషాల హిందూ మహిళల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఉన్నాయి. అతను ఇలా మాట్లాడటం వలన మత ఘర్షణలు జరుగే అవకాశం ఉంది. కనుక అతని పట్ల పోలీస్ వారు చట్టపరమైన చర్యలు తీసుకొని అతనిని ఇక ముందు ఎక్కడ బహిరంగ సమావేశాలలో మాట్లాడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని హిందూ చైతన్య వేదిక తరుపున డిమాండ్ చేస్తున్నాము.

# కందుల ఓబుల రెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత క్యాన్స ర్ వైద్య శిబిరం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ ఆద్వర్యం శ్రీ కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ నందు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ దీప్తి క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించారు,వీరిలో తొమ్మిది మంది కి క్యాన్సర్ పరీక్షలు చేసి నాలుగురిని మేరుగైన వైద్య చికిత్సల కోసం హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ కు సిఫార్స్ చేయడం జరిగింది, డాక్టర్ మాట్లాడుతు ఎన్టీఆర్ వైద్య సేవా క్రింద క్యాన్సర్ చికిత్సకు ఉచిత వైద్యం చేయడం జరుగుతుంది అని మార్కాపూర్ పరిసర ప్రాంత ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంద్రాపటి ప్రభాకర్ , అసోసియేట్ మేనేజర్ మార్కెటింగ్ ,మెహర్ కుమార్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవతరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినికి సత్కారం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం మీర్జపేట గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించి పాఠశాల మొదటి ర్యాంక్ సాధించిన పెరికె మమత ను సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తన తండ్రి కందుల పెద్ద యేసు జ్ఞాపకార్థం డైరెక్టర్ కందుల అనిల్ కుమార్, కందుల విమలమ్మ పాఠశాల మొదటి స్థానం లో నిలిచిన పెరికె మమత ను 5000/- నగదు తో శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేసిన చర్చి పాస్టర్ ను వెంటనే అరెస్ట్ చేయాలి హిందూ సంఘాలు డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రిష్టియన్ మతంకు చెందిన ఒక పాస్టర్ హిందూ మహిళలు మల్లెపూలు పెట్టుకున్న ఆడవారు వేశ్యలు మంచి వారు మల్లెపూలు పెట్టుకోరు రోడ్డు మీద పడి అడ్డమైన సంభందాల పెట్టుకొని తిరిగే వారు మాత్రమే మల్లెపూలు పెట్టుకునేది అని మాట్లాడటం జరిగింది. ఈ కామెంట్స్ చేసింది ఒక చిల్లర వేదవ కాదు ఆతను అంధ్ర రాష్ట్రంలో క్రిష్టియన్సు మతబోదనలు చేసే షాలేం రాజు అనే ఒక చిల్లర పాస్టర్. ఇతను ఒక చర్చీ కార్యక్రమంలో క్రిష్టియన్ల పరిశుద్దులు మిగిలిన వారు కాదు అంటూ ఈ దిక్కుమాలిన వ్యాఖ్యలు చేశాడు ఈ పాస్టర్. వీడు చేసిన ఈ వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల హిందూ మహిళల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఉన్నాయి. అతను ఇలా మాట్లాడటం వలన మత ఘర్షణలు జరుగే అవకాశం ఉంది. ఇతను జీవితంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఈ పాస్టర్ మీద పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకోవాలనీ మార్కాపురం హిందూ మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ఇతని మీద కఠినమైన చర్యలు తీసుకొని యెడల మార్కాపురం హిందూ మహిళలు మరియు హిందూ సంఘాల ఆధ్వంర్యలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. నారాయణ లావణ్య జి వనజాక్షి కోళ్ల అపర్ణసుశీల తదితరులు పాల్గొన్నారు

# మామిడి మాకులపల్లిలో నీటి సమస్య ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

ప్రజా భూమి, లేపాక్షి:



లేపాక్షి మండల పరిధిలోని మామిడి మాకులపల్లిలో రెండు రోజులుగా నీటి సమస్య నెలకొంది. రెండు రోజుల క్రితం గ్రామానికి నీటిని సరఫరా చేసే రెండు బోర్లకు సంబంధించిన మోటార్లు కాలిపోయాయి. దీంతో గ్రామంలో నీటి సమస్య తలెత్తినట్లు కంచి సముద్రం సర్పంచ్ గంగ లక్ష్మమ్మ తెలిపారు. నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సర్పంచ్ ట్యాంకర్ల ద్వారా గ్రామానికి నీటి సరఫరా చేస్తున్నారు. అవసరమైతే మరికొన్ని ట్యాంకర్లను కూడా మామిడి మాకులపల్లి గ్రామానికి పంపడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. కాలిపోయిన మోటార్లకు మరమ్మత్తులు చేసి రెండు రోజుల్లో గ్రామానికి పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేస్తామని సర్పంచ్ తెలిపారు.

# పేద ప్రజల కంటి వెలుగే మా లక్ష్యం

## యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




పేద ప్రజల కంటి వెలుగే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం కోశాధికారి వంకదారి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జులై ఆరవ తేదీన పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో(వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను యువర్స్ ఫౌండేషన్ వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్,జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా,నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు పూజారి లక్ష్మీదేవి, కీర్తిశేషులు పూజారి వెంకటరాముడు జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు (విమలా సారీస్) వారు నిర్వహించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. గత 30 సంవత్సరాల నుండి ధర్మవరం పరిసర ప్రాంతాల ప్రజలకు కొన్ని వేల మందికి ఉచిత కంటి ఆపరేషన్లను నిర్వహించి కంటి చూపును ప్రసాదించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. కంటి శుక్లములు ఉన్న వారిని పరీక్షించి ఉచితంగా ఐఓఎల్ ఆపరేషన్ కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు,ఓటర్ ఐడి కార్డు,రేషన్ కార్డు ల జిరాక్సులు తో పాటు ఫోన్ నెంబర్ చిరునామా సమర్పించాలన్నారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ చాంద్ బాషా, దాతలు పూజారి జగదీష్,వీఆర్వో రాధాకృష్ణ, సహకార దర్శి గర్రె రమేష్ బాబు,స్టార్ ఖలీల్,కౌన్సిలర్ కేతా లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజలు తమ హక్కుల తో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ సూచించారు. శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలగూరు పంచాయితీ నందమూరి నగర్ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి నిర్దిష్టమైన హక్కులు, బాధ్యతలను ఇవ్వడం జరిగిందన్నారు. దీని ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరూ తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. ఆ వయస్సు ఉన్న పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ తల్లిదండ్రులు పనులకు పంపించకుండా పాఠశాలలకు పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. అదే విధంగా దేశం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. దీనికి తోడు ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కు కూడా ఉందన్నారు. ప్రజల తమ బాధ్యతలను గుర్తించి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటక మద్యం రవాణాను అరికట్టాలి

## -పట్టుబడిన వాహనాలను వేలం పాట నిర్వహించండి.

## -ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి చాలా వరకు కర్నాటక సరిహద్దుల్లో ఉందని, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ గట్టి నిఘా ఉంచి కర్నాటక మద్యం రవాణాను అరికట్టాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య స్థానిక అధికారులు, సిబ్బంది ఆదేశించారు. శనివారం అనంతపురం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్ తో కలిసి నాగమద్దయ్య స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే కల్లు దుకాణాల నుంచి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ అరికట్టేలా కల్లు అమ్మకందారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలను, అనుమానితులను బైండోవర్ చేయాలని ఆదేశించారు. రెండు అంతకు మించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. ఎంఆర్పీ ధరలకు మించి మద్యం విక్రయాలు జరిపితే వారిపై కేసులను నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా బెల్టు షాపులు నిర్వహించే వారు ఎంతటి వారైన వారిపై కేసులను నమోదు చేసి, శాఖాపరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం హిందూపురం రూరల్ మండలం తూమకుంట చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగముద్దయ్య పలు రికార్డులను పరిశీలన చేశారు. సిబ్బంది చెక్ పోస్టుకు సరిగా విధులకు హాజరు కావడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సిఐ లక్ష్మి దుర్గయ్యకు ఎప్పటికప్పుడు చెక్ పోస్టును తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, విధులకు హాజరు కాని నిబ్బందితో పాటు నిర్లక్ష్యంగా వ్యహరించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరి వెంట ఎక్సైజ్ సీఐ ఎన్. లక్ష్మి దుర్గయ్య, సిబ్బంది ఉన్నారు.

# మూడవ రోజుకు చేరుకున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల మూడవరోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించడం జరిగింది. ఈరోజు ఈకార్యక్రమానికి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం సంఘీభావం తెలపడం జరిగింది. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ జెవి. రమణ ,కో కన్వీనర్ టి. అయూబ్ ఖాన్, సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొగ్గు నాగరాజు, జయచంద్ర, ఎం. బాబు, మాట్లాడుతూ,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్మవరంలో రిలే నిరాహార దీక్షలు మూడు రోజులుగా చేస్తున్నారని, ముఖ్యంగా అనేక సంవత్సరాలుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గత ప్రభుత్వానికి, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అనేక పర్యాయాలు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని అయినా ప్రభుత్వములో చలనం లేకపోవడం దారుణం అన్నారు. వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రధానంగా కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 36 అమలు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, చనిపోయిన కార్మిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారి డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని,రిస్క్ అలవెన్స్ ,హెల్త్ అలవెన్స్ వర్తింపచేయాలని, ప్రస్తుత పెరుగుతున్న నిత్యవసర వస్తువులధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని తెలిపారు. అనేకసమస్యల పరిష్కారంకోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని, అయినా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్ట లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా పట్టణజనాభా ప్రాతిపదికన కార్మికులసంఖ్యను పెంచాలని, ఇటువంటి ప్రధానమైన సమస్యల పరిష్కారానికై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అలా కానిపక్షంలో సిఐటియురాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మెకు వెళతామని రాష్ట్రప్రభుత్వాన్నీ వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎం. బాబు, చెన్నకేశవులు వెంకటేష్ శ్రీనివాసులు, రమేష్, అనిల్ కుమార్, యోగి, కాటమయ్య, దస్తగిరి, లింగమయ్య ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# హరిజనవాడ ప్రజల సమస్యను పరిష్కరించిన బొందు మహేష్ రెడ్డి..!

ప్రజాభూమి, చంద్రగిరి:







చంద్రగిరి మండలం, తొండవాడ పంచాయతీ పరిధిలోని ,హరిజనవాడ లో వర్షానికి అద్వానంగా మారిన రోడ్లునుమరియు మురికిమయంగా మారినటువంటి వాటర్ ట్యాంక్ ను,తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొందు మహేష్ రెడ్డితన సొంతనిధులతో,శుభ్రపరిచి హరిజనవాడ ప్రజలను రోగాల బారిన పడకుండాసంరక్షించారు. అదేవిధంగారాత్రి సమయాలలో హరిజనవాడ రోడ్డు మార్గాన వెళ్లే చిన్నపిల్లలు, పెద్దలు, విశ్వసర్పాల వల్ల భయభ్రాంతులకు గురికాకుండా, హరిజనవాడ ప్రజలు వెళ్లే మార్గంలో,రోడ్డుకు ఇరువైపులాఅధ్వానంగా మారిన, ముళ్ళు పొదలను,చెత్తను తొలగించి,బ్లీచింగ్ చెల్లించి,తన సొంత నిధులతోశుభ్రం చేయించి, యువతకు ఆదర్శంగా నిలిచారు. గ్రామ సమస్యలను పరిష్కార దిశగా తీసుకెళ్లాలని, ఆలోచన కలిగినటువంటి టిడిపి యువ నాయకుడుబొందు మహేష్ రెడ్డికి హరిజనవాడ గ్రామస్తులు,ఎండిఏ కూటమి నాయకులుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాక్షాత్కార వైభవోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..!

ప్రజాభూమి, చంద్రగిరి:





శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02 తేదీ వరకు మూడు రోజుల పాటు సాక్షాత్కార వైభవోత్సవాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. వాహనసేవల కోసం పెద్దశేష, హనుమంత, గరుడ వాహనాలను సిద్ధం చేశారు. మొదటి రోజు 30వ తేదీ రాత్రి 7 ఉంది గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రెండో రోజు జూలై 01వ తేదీ హనుమంత వాహనంపై, మూడో రోజు జూలై 02వ తేదీ గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జూలై 03న పార్వేట ఉత్సవం..జూలై 03వ తేదీన ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 7-00నుండి11-00 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం11-00 %-% 2-00 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జూన్ 30వ తేదీ నుండి జూలై 03వ తేదీ వరకు నిత్య కళ్యాణోత్సవం, తిరుప్పావడ సేవ, జూలై 01వ తేదీ స్వర్ణపుష్పార్చన, జూలై 02వ తేదీ అష్టోత్తర శతకలశాభిషేకం సేవలను రద్దు చేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677